


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 151, పేజీలు - 08
ఆదివారం, నవంబర్ 9, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక HYDERABAD




## ఎన్నికల్లో మునిగిపోవడానికి ప్రాక్టీస్ చేస్తున్నారు

**- రాహుల్ గాంధీపై ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు**



బీహార్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒకచోట మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. బీహార్ చేపలను చూడటానికి పెద్దపెద్దవారు వస్తున్నారని, ఎన్నికల్లో మునిగిపోవడానికి ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇటీవల బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి రాహుల్ గాంధీ చేపలు పట్టేందుకు వెళ్లారు. ఆయన వెంట మాజీ మంత్రి, వికాస్‌శీల్

2లో..

## జూబ్లీహిల్స్ లో ఎగిరే జెండా

# ఎవరిది.?

**రేవంత్ రెడ్డికే అసలు పరీక్ష.. అందుకే సర్వశక్తులూ ఒడ్డి.?**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ అని చెప్పాలి. ఈ ఉప ఎన్నిక ఫలితంతో అన్ని అనుమానాలకు చెక్ పెట్టవచ్చన్నది ఆయన ఆలోచన. అదే సమయంలో ఏ మాత్రం తేడా వచ్చినా అందుకు రేవంత్ రెడ్డి పార్టీ పరంగా ఇబ్బందులు కూడా ఎదుర్కొనాల్సి వస్తుంది. అందుకే ముఖ్యమంత్రి హోదాలో కూడా రేవంత్ రెడ్డి బస్తీ పర్యటనలు చేస్తూ, కార్నర్ మీటింగ్ లలో పాల్గొంటూ, రోడ్ షో లు చేస్తూ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఒకరకంగా చెప్పాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వశక్తులూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక కోసం వినియోగిస్తున్నారు. అందుకే తనతో పాటు మంత్రివర్గాన్ని మొత్తాన్ని ప్రచారంలోకి దించారు.

### ఫలితం తర్వాత..

బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు కావడంతో పాటు సెంటిమెంట్ ఏదైనా పనిచేసే అవకాశముందని భావించిన రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లే కనపడుతుంది. నిజంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక రేవంత్ పాలనకు పరీక్ష అని చెప్పాలి. రెండేళ్ల పాలనకు ఇది రెఫరెండంగానే ప్రజలు చూడకపోయినా ప్రత్యర్థులు, హైకమాండ్ చూస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అధికారంలో ఉండి ఉప ఎన్నికలో పార్టీకి విజయం సాధించి పెట్టకపోతే వచ్చే విమర్శలకు కూడా రేవంత్ రెడ్డి తట్టుకుని నిలబడాల్సి ఉంటుంది. ఆ విషయం ఆయనకు కూడా తెలుసు. అందుకే సైన్యాన్ని మొత్తాన్ని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలోనే మోహరించారు.

### స్థానిక సంస్థల ఎన్నికలపై..

మరొకవైపు ఈ ఎన్నిక తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. ఈ ఎన్నిక ఫలితం ప్రభావం కూడా లోకల్ ఎన్నికలపై పడుతుంది. అయితే రేవంత్ రెడ్డి పూర్తిగా ఆత్మవిశ్వాసంతో కనిపిస్తున్నారు. సర్వేలన్నీ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలో వచ్చాయి. అందుకే

2లో..

## జూబ్లీహిల్స్‌లో పక్క నియోజకవర్గాల

# ఓటర్లను చేర్చారు

**- ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని విమర్శ**
**- ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోందన్న టీపీసీసీ చీఫ్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా భారతీయ జనతా పార్టీ అవకతవకలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ఇప్పటివరకు 5 కోట్ల మందికిపైగా ప్రజలు మద్దతు తెలిపారని వెల్లడించారు.

### ఓటు చోరీని రాహుల్ సాక్ష్యాలతో బయటపెడుతున్నారు

లోక్‌సభతో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేసిన అవకతవకలను కాంగ్రెస్ పార్టీ ఆధారాలతో సహా నిరూపిస్తోందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కర్ణాటకలోని మహదేవ్‌పుర నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో జరిగిన భారీ తప్పిదాలు, బీజేపీ చేసిన మోసాలను రాహుల్ గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టినా ఎన్నికల సంఘం (ఈసీ) ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని

2లో..

## ప్రతి ఎర్రచందనం

# దుంగకూ బార్ కోడ్

**ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తే తాటతీస్తానన్న పవన్ కళ్యాణ్**

**- అడవిలో 4 కిలోమీటర్లకు పైగా ప్రయాణం, 2 కిలోమీటర్ల కాలినడక**
**- రిజర్వ్ ఫారెస్ట్ వాచ్ టవర్ నుంచి అటవీ ప్రాంతం పరిశీలన**
**- ఎర్రచందనం స్మగ్లింగ్, నిరోధక చర్యలపై అధికారులతో సమీక్ష**



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. శనివారం నాడు తిరుపతి జిల్లాలోని మామండూరు అటవీ ప్రాంతాన్ని ఆయన సందర్శించి, అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. అటవీ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన నేరుగా అడవిలోకి వెళ్లి పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్ అటవీ మార్గంలో నాలుగు కిలోమీటర్లకు పైగా ప్రయాణించారు. అనంతరం వాహనం దిగి దాదాపు రెండు కిలోమీటర్ల మేర కాలినడకన

2లో..

## ఢిల్లీలో భట్టి విక్రమార్క ఇంటిపై ఐటీ దాడులు

**హరీష్ రావు సంచలన ఆరోపణలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీలోని ఇంటిపై ఒక నెలకు ముందు ఆదాయపు పన్ను (ఐటీ) విభాగం దాడి చేసినట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి. హరీశ్ రావు ఆరోపించారు. గురుగావ్‌లో భట్టి ఇంటితో పాటు అత్తమామలు ఉంటున్న ఇళ్లల్లో సోదాలు చేసి ఐటీ

2లో..

# కుప్పానికి పారిశ్రామిక కళ

**ఒకేరోజు 7 పరిశ్రమలకు శంకుస్థాపన చేసిన చంద్రబాబు**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తూ, ఒకే రోజు ఏకంగా ఏడు భారీ పరిశ్రమలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. రూ. 2,203 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చే ఈ పరిశ్రమల కోసం 241 ఎకరాల స్థలం కేటాయించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,330 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఒకప్పుడు

2లో..



## ప్రజల దృష్టి మరల్చేందుకే నాపై రేవంత్ ఆరోపణలు

**- ఎన్నికల హామీల అమలులో రేవంత్ విఫలమయ్యారన్న కిషన్ రెడ్డి**
**- హైకమాండ్‌కు భయపడే కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణ - తెలంగాణ అభివృద్ధిపై చర్చకు రావాలని రేవంత్, కేసీఆర్‌కు సవాల్**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి తనపైన, బీజేపీపైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు? ఆ హామీలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి. ఆ విషయం పక్కన పెట్టి బీఆర్ఎస్, బీజేపీ కలిసిపోయాయని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. గతంలో ఎన్నికల సమయంలోనూ రేవంత్ రెడ్డి

2లో..

# ఎమ్మెల్యేలపై చంద్రబాబు సీరియస్

**- 48 మందికి నోటీసులు జారీ**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** టీడీపీ ఎమ్మెల్యేల్లో 48 మంది పూర్తిగా దారి తప్పారని చంద్రబాబునాయుడు గుర్తించారు. ఎన్నిసార్లు చెప్పిన వినకపోవడంతో నోటీసులు జారీ చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం, ప్రవర్తనలో లోపాలు ఉన్న 48 మంది ఎమ్మెల్యేలకు వెంటనే నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. తీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమైన సీఎం, పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత వంటి కార్యక్రమాలపై సమీక్షించారు.

### పేదలకు సాయంగా ఇచ్చే చెక్కులూ పంపిణీ చేయని ఎమ్మెల్యేలు

ప్రజల సమస్యలను పరిష్కారానికి ఎమ్మెల్యేలు ఎంత మంది అందుబాటులో ఉంటున్నారో తెలుసుకున్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాల పరిమితి తీరిపోయే వరకూ పంపిణీ చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెన్షన్ల పంపిణీ,

2లో..

# ఔట్ అలర్ట్..

## పెరుగుతున్న చలి

**- పడిపోతున్న ఉష్ణోగ్రతలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలుగు రాష్ట్రాలపై చలి పంజా విసురుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గురువారం రాత్రి నుంచే రాష్ట్రవ్యాప్తంగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతుండ గా, ప్రస్తుతం మరింతగా పడిపోయాయి. ఇకపై టెంపరేచర్ మరింత తగ్గే అవకాశాలున్నాయని వాతావరణ విభాగం హెచ్చరిస్తోంది. ఇదే సమయంలో ద్రోణి కారణంగా పలు ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందనే హెచ్చరికలు జారీ అవుతున్నాయి. దీంతో ప్రస్తుత సీజన్ లో ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో రాత్రిపూట చలిగాలుల తీవ్రత ఎక్కువైంది. చాలాచోట్ల కని ష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వర్షాలు దాదాపుగా తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో రాత్రి వేళల్లో చలి పెరుగుతుందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. రాబోయే వారం రోజుల్లో వాయవ్య, సెంట్రల్ ఇండియాలో

2లో..

## ఎంజీఎంలో దూది ఉంటే

# సూది లేదు

**వరద సాయం ఇదేనా అని నిలదీసిన కవిత**



వరంగల్ (ప్రశ్న న్యూస్) వరద ముంపుకు గురైన ప్రాంతాలలో ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి సహాయం చేయలేదని, వరంగల్లో 150 ఇళ్లు కొట్టుకుపోతే నయా పైసా సాయం అందలేదని తెలంగాణ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఉందని కవిత పేర్కొన్నారు. ఇక వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో పరిస్థితి సూది ఉంటే దూది లేదని, బేసిక్ మందులు కూడా లేవని, పరిస్థితిని కళ్ళకు కట్టినట్టు చెప్పారు.

### కవిత జనం బాట పాదయాత్ర

వరంగల్, హన్మకొండ జిల్లాలలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత జనం బాట పాదయాత్ర కొనసాగుతుంది. ఈ పాదయాత్రలో భాగంగా కవిత వరంగల్ లోని సమ్మయ్య నగర్ సహా చుట్టు పక్కల ప్రాంతాల్లో వరదలో మునిగిన ఇళ్లను పరిశీలించారు. 15 రోజుల క్రితం సీఎం ఇక్కడికి వచ్చి ప్రజలకు చాలా హామీలు ఇచ్చారని, కానీ ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు.

### ప్రకృతి విపత్తు కాదు, కాంగ్రెస్ తెచ్చిన విపత్తు

సీఎం మాట అంటే అది జీవోతో సమానమని ఆయనే అన్నాడు. మరి సీఎం మాట ఎందుకు అమలు కాలేదని కలెక్టర్ గారిని ప్రశ్నిస్తున్నానన్నారు. ఇది పకృతి విపత్తు కాదు, కాంగ్రెస్ తెచ్చిన విపత్తు అన్నారు. వరంగల్, హన్మకొండలో నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు.

2లో..

## ఎన్నికల్లో మునిగిపోవడానికి ప్రాక్టీస్ చేస్తున్నారు

ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, ఉప ముఖ్యమంత్రి అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు. చేపలు పట్టేందుకు సాహ్నీ నీళ్లలోకి దిగి వల వేశారు. కాసేపటికి రాహుల్ గాంధీ కూడా నీళ్లలోకి దిగి మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. సరదాగా ఈత కొట్టారు. ఈ సందర్భంగా జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వారికి పలు హామీలు గుప్పించారు. వేట నిషేధిత కాలంలో మత్స్యకారుల కుటుంబాలకు రూ. 5 వేల చొప్పున ఆర్థిక సాయం, బీమా సదుపాయం, చేపల మార్కెట్ల ఏర్పాటు, మత్స్య సంపద కోసం జలవనరుల పునరుద్ధరణ వంటి హామీలు ఇచ్చారు.

## జూబ్లీహిల్స్ లో ఎగిరే జెండా ఎవరిది.?

సామాజికవర్గాల వారీగా సమావేశమవుతూ రేవంత్ రెడ్డి విజయాన్ని గాంధీభవన్ కు చేరువ చేసే ప్రయత్నంలో పడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దాదాపు లక్షన్నర మంది ముస్లిం సామాజికవర్గానికి చెందిన ఓటర్లున్నారు. వీటిలో 80 శాతం ఓట్లు పడితే చాలు అని భావించారు. ఎంఐఎం మద్దతు కూడా తమకు కలసి వస్తుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఆంధ్రప్రాంత ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని, సినీ కార్మికులకు వరాలు ప్రకటించడం వంటి చర్యలతో ముందుకు వెళుతున్నారు. మరి చివరకు ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందన్నది చూడాలి.


# పతి ఎర్రచందనం దుంగకూ బార్ కోడ్

అడవి లోపలికి వెళ్లారు. దారి పొడవునా ప్రతి చెట్టును, మొక్కను ఆసక్తిగా గమనిస్తూ అటవీ శాఖ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎర్రచందనం, అంకుడు, తెల్లమద్ది, వెదురుతో పాటు కేవలం శేషాచలం అడవుల్లో మాత్రమే కనిపించే అరుదైన వృక్ష జాతుల గురించి ఆరా తీశారు. అనంతరం నేపిరయర్ రిజర్వ్ ఫారెస్ట్ వద్ద ఉన్న వాచ్ టవర్ ఎక్కి మొత్తం అటవీ ప్రాంతాన్ని వీక్షించారు. వెలిగొండ, శేషాచలం అటవీ సరిహద్దులు, స్వర్ణముఖి నది ఉద్భవించే ప్రాంతం వంటి భౌగోళిక అంశాలపై అధికారులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. పర్యటనలో భాగంగా గుంటి మడుగు వాగు వద్ద కాసేపు కూర్చుని, అక్కడి ప్రశాంత వాతావరణాన్ని, పరిసరాలను తిలకించారు. వాగుకు ఇరువైపులా ఉన్న చెట్ల రకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో ప్రధాన సమస్యగా ఉన్న ఎర్రచందనం స్మగ్లింగ్‌పై మంత్రి దృష్టి సారించారు. స్మగ్లింగ్‌ను అరికట్టడానికి చేపడుతున్న చర్యలు, టాస్క్‌ఫోర్స్ పనితీరు, అటవీ సిబ్బంది నిర్వహిస్తున్న కూంబింగ్ ఆపరేషన్ల గురించి అధికారులతో సమీక్షించారు. సిబ్బంది ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకుని, వారికి పలు సూచనలు చేశారు. మామండూరు అటవీ ప్రాంతాన్ని సందర్శించిన సందర్భంగా అక్కడ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఇక, తిరుపతి జిల్లా మంగళంలో అటవీ శాఖకు చెందిన ఎర్ర చందనం గొడౌన్ ను కూడా పరిశీలించారు. 8 గోడౌన్లలో ఉన్న ఎర్రచందనం లాట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ, బి. సీ, నాన్ గ్రేడ్ ల వారీగా దుంగల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి గోడౌన్ లో రికార్డులు పరిశీలించారు. ప్రతి ఎర్ర చందనం దుంగకి ప్రత్యేక బార్ కోడింగ్, లైవ్ ట్రాకింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, పట్టుబడిన దగ్గర నుంచి అమ్ముడుపోయే వరకు ఒక్క దుంగ కూడా మిస్ అవకూడదని అటవీశాఖ అధికారులను ఆదేశించారు.

## ఢిల్లీలో భట్టి విక్రమార్క ఇంటిపై ఐటీ దాడులు

అధికారులు హార్డ్ డిస్కులు, కంప్యూటర్లు తీసుకెళ్లారని అన్నారు. హరీశ్ రావు శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. భట్టి విక్రమార్క ఢిల్లీలోని ఇంటిపై ఐటీ దాడి జరిగినా, అది ప్రజలకు తెలియలేదన్నారు. బీజేపీ-కాంగ్రెస్ మధ్య ఎలాంటి ఒప్పందం ఉంటే ఇలా దాస్తారని ఆయన ప్రశ్నించారు. హరీశ్ రావు ఆరోపణల్లో మరో కీలక అంశం, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ఈడీ దాడులు.

## ఎమ్మెల్యేలపై చంద్రబాబు సీరియస్



2024 సెప్టెంబర్ 27న ఈడీ, పొంగులేటి ఇంట్లోపాటి ప్రాంగణాలపై దాడి చేసింది. మనీ లాండరింగ్ కేసులో ఈ దాడి జరిగినా, ఈడీ నుంచి అధికారిక ప్రకటన లేదని హరీశ్ విమర్శించారు. 'ఈడీ దాడి తర్వాత కూడా ఎలాంటి స్టేట్‌మెంట్ లేదు. ఇది బీజేపీ-కాంగ్రెస్ మధ్య ఒప్పందానికి సంకేతమా?' అని ప్రశ్నించారు. ఈడీ దాడిలో పొంగులేటి సంబంధిత వ్యక్తుల ఆస్తులు, డాక్యుమెంట్లు పట్టుకున్నట్లు సమాచారం, కానీ అధికారికంగా ఏమీ వెల్లడి కాలేదు. మహారాష్ట్ర, హర్యానా, బీహార్ అసెంబ్లీ ఎన్నికల ముంతో తెలంగాణ ప్రభుత్వం 'బిగ్ కాంట్రాక్టర్ బిల్లులు' క్లియర్ చేసినట్లు హరీశ్ రావు ఆరోపించారు. 'ఈ బిల్లులు ఎంత మొత్తం? ఎవరికి ప్రయోజనం? బీజేపీ-కాంగ్రెస్ కలిసి ఎన్నికల్లో డబ్బు పంచుకున్నారా?' అని ప్రశ్నించారు. 'వైట్ పేపర్ విడుదల చేసి ప్రజలకు వివరాలు చెప్పాలి' అని డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించేందుకు హరీష్ రావు ఈ వివరాలు వెల్లడించారు. అయితే నిజంగా భట్టి విక్రమార్క అత్తమామలు గురుగావ్ లో నివాసం ఉంటారా, వారి ఇంట్లో ఐటీ దాడులు జరిగాయా అన్నదానిపై ఇప్పటి వరకూ అధికారిక సమాచారం లేదు. ఒక వేళ ఉన్నా భట్టి విక్రమార్క కు అక్కడి ఐటీ దాడులతో సంబంధం ఏముంటుందన్న ప్రశ్న వస్తోంది. అయితే ఐటీ అధికారులు ఎలాంటి ప్రకటన చేయకపోవడతో రహస్యంగా ఉంచారని అది ఆ రెండు పార్టీల మధ్య ఉన్న ఒప్పందం అని హరీష్ రావు ఆరోపించడానికి కారణం అయింది. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసే కార్యక్రమాల్లో 48 మంది ఎమ్మెల్యేలు పాల్గొనకపోవడం సీఎం దృష్టికి వచ్చింది. బ్యాక్ ఆఫీసు, ప్రోగ్రాం కమిటీకి ఆదేశాలు జారీ చేస్తూ, ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చి వివరణ కోరాలని సూచించారు. వివరణ సంతృప్తికరంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### పెన్షన్ల పంపిణీకీ దూరం

పేదల సేవలో భాగంగా పెన్షన్ల పంపిణీలో మంత్రులు, ఎమ్మెల్యేలు తప్పకుండా పాల్గొనాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని, కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడాలని సూచించారు. టీడీపీ కార్యకర్తలకు ఇన్సురెన్స్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో కూడా ఎమ్మెల్యేలు తప్పకుండా పాల్గొనాలి. పనిచేసిన వారందర్నీ కలుపుకుని వెళ్లాలన్నారు. ప్రతి శుక్రవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయాల్లో జరిగే ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాల్గొనాలి. పాల్గొనకపోతే పార్టీ కేంద్ర కార్యాలయం వివరణ తీసుకోవాలి ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు గతంలో కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

### పనితీరు మారకపోతే పక్కన పెట్టాలని చంద్రబాబు నిర్ణయం

పేదలకు ఎన్నోకష్టాల్లో ఉంటే సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకుంటారు. వారికి మంజూరు అయిన డబ్బులు కూడా ఇవ్వడానికి ఎమ్మెల్యేలకు తీరిక లేకపోతే ఇక వారికి ప్రజా సేవ చేయడానికి అర్హత ఏముంటుందన్న ప్రశ్నలు వస్తున్నాయి. సీఎం ఆర్ఎఫ్ చెక్కులకు మూడు నెలల పరిమితి ఉంటుంది. ఇష్యూ చేసిన తేదీ నుంచి మూడు నెలల పాటు చెక్కులు పంపిణీ చేయకపోవడం వల్ల అవి తిరిగి వస్తున్నాయి . కొత్తగా చెక్కులు జారీ చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఇది సీఎంను అసహనానికి గురి చేసింది. ఇప్పటి వరకూ చూశామని ఇక పనితీరు మార్చుకోకపోతే పక్కన పెట్టాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.

# జూబ్లీహిల్స్‌లో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారు

అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ చేసిన కుట్రలను రాహుల్ గాంధీ స్పష్టమైన రుజువులతో నిరూపించారని ప్రస్తావించారు.

### హర్యానాలో ఫేక్ ఓటర్లు.. బిహార్‌లో అదే సీన్

హర్యానాలో 25 లక్షలకుపైగా నకిలీ ఓటర్లు, 5 లక్షల డూప్లికేట్ ఓటర్లు, వందలాది తప్పుడు చిరునామాలు, వేలాది తప్పు ఫోటో వివరాలు ఉన్నాయని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఒకే మహిళ ఫోటోతో 22 ఎంట్రీలు, 100 ఓటరు కార్డులు ఉన్నట్టుగా రాహుల్ గాంధీ నిర్ధారించారని ఆయన వివరించారు.
ఇదే తరహాలో బీహార్‌లో కూడా బీజేపీ సహకారంతో "సర్" పేరుతో సంబంధం లేని ఓట్లను తొలగించిందని ఆయన విమర్శించారు.

ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుత ఎన్నికల సంఘం బీజేపీ చెప్పుచేతుల్లో ఉందని, ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు.

### ఓటు చోరీపై ప్రజలు అర్థం చేసుకోవాలి..

ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ బిహార్‌లో ప్రారంభించిన 'ఓటు అధికార్ ర్యాలీ' బీజేపీలో వణుకు పుట్టించిందని మహేష్ గౌడ్ అన్నారు. హర్యానాలో అనుసరించిన ఫార్ములాను ఉపయోగించి బీజేపీ ఇప్పుడు బీహార్‌లో గెలవాలని ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. గతంలో జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో పక్క జిల్లాల ఓటర్లను నమోదు చేసి, బీజేపీ సహకారంతో బీఆర్ఎస్ గెలిచిన ఉదాహరణను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన ఓటు చోరీలను ప్రజలు అర్థం చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

"ఇందిరా గాంధీ ఏనాడు అవకతవకలకు పాల్పడలేదు. ఓటు హక్కును కాలరాసే హక్కు ఎవరికీ లేదు" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, అల్లం భాస్కర్, హనుమంతు రావు, లింగం యాదవ్, గజ్జి భాస్కర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### నవీన్ యాదవ్‌ను గెలిపించండి.. భట్టి విక్రమార్క

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను పెద్ద మెజారిటీతో గెలిపించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం మీ ప్రార్థనా మందిరాలలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ క్యాబినెట్ మొత్తం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ సమాజ హితం కోసం ప్రజా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని, ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మొత్తం సమాజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, అరచేతుల్లో పెట్టి రక్షించుకోవాల్సిన కర్తవ్యం ప్రజలపై ఉందన్నారు. నవీన్ యాదవును గెలిపించి ఈ ప్రభుత్వాన్ని దీవించి ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఓటర్లపైనే ఉందన్నారు.

# కుప్పానికి పారిశ్రామిక కళ

అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కుప్పాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు కానున్న ఈ ఏడు సంస్థల్లో దేశంలోని దిగ్గజ కంపెనీలు ఉన్నాయి. ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన హిందాల్కో సంస్థ రూ.586 కోట్లతో మొబైల్, ల్యాప్‌టాప్ వంటి టెక్ పరికరాల విడిభాగాల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. శ్రీజా డైరీ రూ.290 కోట్లతో సమీకృత డెయిరీ, పశువుల మేత ప్లాంటును, ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.525 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ డెయిరీ ఉత్పత్తుల కాంప్లెక్స్‌ను, ఎస్వీఎఫ్ సోయా రూ.373 కోట్లతో వంట నూనెల తయారీ యూనిట్‌ను స్థాపించనున్నాయి. వీటితో పాటు మదర్ డైరీ రూ.260 కోట్లతో పండ్ల రసాల యూనిట్‌ను, ఇ-రాయిస్ ఈవీ రూ.200 కోట్లతో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కేంద్రాన్ని, అలీప్ సంస్థ రూ.27 కోట్లతో మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక పార్కును అభివృద్ధి చేయనుంది.

### కుప్పం దశ మార్చే ప్రణాళిక

ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. సింగిల్ విండో విధానం ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు ఇస్తున్నామని, భవిష్యత్తులో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఏరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు కూడలిగా ఉన్న కుప్పం భౌగోళిక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు.

### రైతులకు, మహిళలకు పెద్దపీట

ఈ పరిశ్రమల రాకతో కేవలం యువతకు ఉద్యోగాలే కాకుండా, స్థానిక రైతులు, మహిళలకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరనుంది. శ్రీజా డెయిరీ రోజుకు నాలుగు లక్షల లీటర్ల పాలను, మదర్ డైరీ పండ్లను, ఎస్వీఎఫ్ సోయా స్థానిక పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తాయని, దీనివల్ల పాడి, వ్యవసాయ రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని సీఎం తెలిపారు. ప్రత్యేకంగా మహిళల కోసం అలీప్ సంస్థ నిర్మిస్తున్న 'మహిళా శక్తి భవన్' ద్వారా 4,000 మందికి ఉపాధి, శిక్షణ లభిస్తాయని చెప్పారు. ఈ ఏడాదిలో డ్వాక్రా, మెప్మా సంఘాల నుంచి లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. "వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్, వన్ ఫ్యామిలీ-వన్ ఏఐ నిపుణుడు అనే పాలసీలతో చరిత్రను తిరగరాస్తాం" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### త్వరలో మరో 8 కంపెనీలు

ఈ ఏడు కంపెనీలే కాకుండా త్వరలోనే రూ.6,339 కోట్ల పెట్టుబడితో మరో 8 సంస్థలు కుప్పానికి రానున్నాయని, వాటి ద్వారా అదనంగా 43 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని చంద్రబాబు శుభవార్త చెప్పారు. దీంతో బ్యాటరీ టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, ఫుడ్ లాజిస్టిక్స్ వంటి రంగాల్లో కుప్పం కీలక కేంద్రంగా మారనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కరవును దూరం చేసేందుకు 700 కిలోమీటర్ల దూరం నుంచి హంద్రీ-నీవా జలాలను కుప్పానికి తీసుకొచ్చామని, దీంతో తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలకు నీటి కొరత ఉండదని హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ, సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు.

## ప్రజల దృష్టి మరల్చేందుకే నాపై రేవంత్ ఆరోపణలు

ఇలాంటి తప్పుడు ప్రచారాలే చేశారు. నాపై ఎన్ని వ్యక్తిగత విమర్శలు చేసినా భయపడేది లేదు. తెలంగాణ అభివృద్ధి విషయంలో నాకు రేవంత్ సర్టిఫికెట్ అస్సలు అవసరం లేదు. ఈ రాష్ట్రానికి బీజేపీ ఏం చేసిందో ప్రజలకు స్పష్టంగా తెలుసు" అని కిషన్ రెడ్డి అన్నారు.
తమది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాదిరిగా అవినీతి, కుటుంబ పార్టీ కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం మాత్రమే బీజేపీకి తెలుసని, తమ పాలనపై ఇప్పటివరకు ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని గుర్తుచేశారు. ఫేక్ వీడియోలతో తమ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. "కాంగ్రెస్ హైకమాండ్‌కు భయపడి రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణ అభివృద్ధిపై నేను చేసిన పనుల గురించి వివరణ వినే ధైర్యం కేసీఆర్‌కు, రేవంత్ రెడ్డికి ఉందా?" అని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైన 'ఫెయిల్యూర్ ప్రభుత్వం' అని ఆయన దుయ్యబట్టారు.

# బీ అలర్ట్.. పెరుగుతున్న చలి



ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-5 డిగ్రీల సెల్సియస్ తక్కువగా ఉండే అవకాశం ఉంది. సెంట్రల్, వెస్ట్ ఇండియాలో వచ్చే 48 గంటల్లో 2-3 డిగ్రీలు, ఈస్ట్ ఇండియాలో వచ్చే 3 రోజుల్లో 3-4 డిగ్రీలు ఉష్ణోగ్రతలు తగ్గుతాయని అంచనా వేసింది. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. తెలంగాణలో ఆదిలాబాద్ జిల్లా బేలలో శుక్రవారం అతి తక్కువగా 14.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో చలి ఎక్కువగా వణికిస్తున్నది. రాత్రిపూట ప్రజలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 20 నుంచి 25 డిగ్రీల సెల్సి యస్, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 29 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యాయి. ఈ నెల 9న మరింత తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వాతావరణ శాఖ ప్రజలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గుండె మరియు శ్వాస సంబంధ సమస్యలతో బాధపడేవారు రాత్రివేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని తెలిపింది. రాబోయే రోజుల్లో పలు ప్రాంతాల్లో తక్కువ ఉష్ణోగ్రతలు, పొగమంచు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున, ప్రయాణాలలో అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

## ఎంజీఎంలో దూది ఉంటే సూది లేదు

ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించిన కవిత ఎంజీఎం హాస్పిటల్ లో వసతులు, సౌకర్యాలు ఎలా ఉన్నాయో తెలుసుకున్నాం అన్నారు.

### వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో సూది ఉంటే దూది లేదు

తెలంగాణ వచ్చాక ఈ హాస్పిటల్ సరిపోదని కొత్తది కట్టుకోవాలనుకున్నాం. వరంగల్ జైలు స్థలాన్ని తీసుకొని 20ఫ్లోర్లతో నిర్మించతలపెట్టిన హాస్పిటల్ ఆగిపోయిందన్నారు. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో సూది ఉంటే దూది లేదు. దూది ఉంటే సూది లేదన్నట్లుగా ఉంది పరిస్థితి అన్నారు. ఉచితంగా అందించే బేసిక్ మందులు కూడా లేవన్నారు. వరంగల్ జిల్లా నుంచి ఇద్దరు, ముగ్గురు మంత్రులున్న ఫలితం లేదని, ఎంజీఎంలో టెస్టులు చేసేందుకు కావాల్సిన కెమికల్స్ కూడా లేవన్నారు.

### రాజకీయాలు అప్పుడు చేసుకుందాం

ఇలా ఎవరు చేసినా తప్పేనని, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎవరిదైనా అది తప్పే అన్నారు. ఎన్నికలు ఉన్న చివరి ఏడాది రాజకీయాలు చేసుకుందామని అప్పటివరకు పేద ప్రజల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో బీజేపీ మూడు సార్లు గెలిచింది. కాంగ్రెస్ గెలిచి రెండేళ్లు అయ్యింది. బీఆర్ఎస్ హయాంలో సమస్యలు తీరాక ఇప్పుడు తీరకపోతే ఏంటీ పరిస్థితి? అని ప్రశ్నించారు. తాను ఇప్పుడు ఓట్ల కోసం రాలేదని, ప్రజల సమస్యలను తెలుసుకోవాలని వచ్చానని అన్నారు.

### పరిష్కారమైన సమస్యలపై యాక్షన్ టేక్టెన్ రిపోర్ట్ విడుదల చేస్తాం

జనం బాట కు సంబంధించి 5 జిల్లాలకు కలిపి యాక్షన్ టేక్టెన్ రిపోర్ట్ విడుదల చేస్తాం అన్నారు. 5 జిల్లాల్లో మా దృష్టికి వచ్చిన సమస్యలు వాటిలో పరిష్కారమైనవి 5 జిల్లాల వారీగా రిపోర్ట్ విడుదల చేస్తామని పేర్కొన్నారు. తాను పిల్లల్ని వదిలేసి టైంపాస్ కోసం పర్యటన చేయడం లేదన్నారు. తన పర్యటనలతో ప్రజల సమస్యలు పరిష్కారమైతే ప్రజలకు పైసా మేలు జరిగితే తన జన్మ ధన్యమైనట్టేనని కవిత పేర్కొన్నారు.

## బెడిసికొట్టిన శాంతి చర్చలు

### - పాకిస్థాన్‌పై ఆఫ్ఘనిస్థాన్ ఫైర్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించేందుకు జరిగిన శాంతి చర్చలు విఫలమయ్యాయి. ఖతార్, టర్కీ దేశాల మధ్యవర్తిత్వంలో ఇస్తాంబుల్‌లో రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశాలు ఎటువంటి ఫలితం తేలకుండానే ముగిశాయి. చర్చలు విఫలమవడానికి పాకిస్థాన్ బాధ్యతారహిత వైఖరే కారణమని ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ పాలకులు తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో ఇరు దేశాల మధ్య ఘర్షణలు కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. శనివారం ఉదయం తాలిబన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేశారు. "ఈ చర్చల్లో పాకిస్థాన్ తన భద్రతా వైఫల్యాలన్నింటినీ ఆఫ్ఘనిస్థాన్‌పై నెట్టే ప్రయత్నం చేసింది. అదే సమయంలో ఆఫ్ఘన్ భద్రతకు గానీ, తమ సొంత భద్రతకు గానీ బాధ్యత వహించడానికి ఎలాంటి సుముఖత చూపలేదు. పాక్ అనుసరించిన బాధ్యతారహితమైన, సహకరించని వైఖరి వల్లే చర్చలు విఫలమయ్యాయి" అని ఆయన పేర్కొన్నారు.మరోవైపు, పాకిస్థాన్ కూడా చర్చల్లో ఎలాంటి పురోగతి లేదని శుక్రవారమే అంగీకరించింది. అంతర్జాతీయ సమాజానికి ఇచ్చిన హామీ మేరకు తాలిబన్లు ఉగ్రవాదాన్ని అరికట్టడంలో విఫలమయ్యారని పాక్ ఆరోపిస్తోంది. ముఖ్యంగా, తమ దేశంలో అనేక దాడులకు పాల్పడుతున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులకు ఆఫ్ఘన్ ప్రభుత్వం ఆశ్రయం కల్పిస్తోందని ఇస్లామాబాద్ ఆరోపిస్తోంది. అయితే ఈ ఆరోపణలను తాలిబన్లు ఖండించారు. ఏ దేశంపైనా దాడికి తమ భూభాగాన్ని ఉపయోగించుకోనివ్వబోమని, అదే సమయంలో తమ సార్వభౌమత్వానికి భంగం కలిగించే చర్యలను గట్టిగా ప్రతిఘటిస్తామని వారు స్పష్టం చేశారు. గత కొన్ని నెలలుగా ఇరు దేశాల సరిహద్దుల్లో ఘర్షణలు తీవ్రమయ్యాయి. అక్టోబర్ ప్రారంభం నుంచి జరిగిన దాడుల్లో ఆఫ్ఘన్ వైపు 50 మంది పౌరులు మరణించారని, 447 మంది గాయపడ్డారని ఐక్యరాజ్యసమితి తెలిపింది. మరోవైపు, తాలిబన్ల దాడుల్లో 23 మంది సైనికులు మరణించారని, 29 మంది గాయపడ్డారని పాక్ సైన్యం ప్రకటించింది. చర్చలు విఫలమవడంతో మధ్యవర్తిత్వం వహించిన ఖతార్, టర్కీలకు పాకిస్థాన్ కృతజ్ఞతలు తెలుపుతూనే, తమ ప్రజలను, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.



# రెండే రెండు రెబ్బలు తింటే డాక్టర్‌తో పని ఉండదిక..

**మన వంటింట్లో ఎన్నో సహజ ఔషధాలు దాగున్నాయి.. మీరు తరచుగా జలుబు, ఇన్ఫెక్షన్లతో బాధపడుతుంటే.. పచ్చి వెల్లుల్లి మీకు అద్భుతంగా సహాయపడుతుంది. దీనికి బలమైన యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు ఉన్నాయి. దీనిని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల ఎన్నో సమస్యల నుంచి బయటపడొచ్చు. వెల్లుల్లిలో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి.. వెల్లుల్లి మన ఆహార రుచిని పెంచడమే కాకుండా.. ఇది అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న సహజ సూపర్‌ఫుడ్ కూడా.**

వెల్లుల్లిని ఉడికించి తిన్నా.. లేదా పచ్చిగా.. ఇలా ఎలా తిన్నా మంచిదే.. కానీ పచ్చి వెల్లుల్లి తినడం వల్ల మీకు మరిన్ని పోషకాలు లభిస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మీ రోగనిరోధక శక్తిని పెంచడం నుండి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వరకు, ఇది మీ శరీరానికి మంచిదిగా చెబుతున్నారు. అందుకే.. మీ దినచర్యలో పచ్చి వెల్లుల్లిని చేర్చుకుంటే అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. వెల్లుల్లిలో విటమిన్లు, ఖనిజాలు, ఇతర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇది విటమిన్ సి, విటమిన్ బి6, మాంగనీస్, ఇతర పోషకాలకు మంచి వనరు. ఇది తక్కువ కేలరీలు కలిగి ఉంటుంది.. ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మీరు తరచుగా జలుబు, ఇన్ఫెక్షన్లతో బాధపడుతుంటే, పచ్చి వెల్లుల్లి మీకు సహాయపడుతుంది. ఇది బలమైన యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలను కలిగి ఉంటుంది.. ఇది మీ శరీరం వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. ఒక అధ్యయనం ప్రకారం, పచ్చి వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. హానికరమైన బ్యాక్టీరియాను దూరంగా ఉంచుతుంది. పోషకాహార నిపుణుల ప్రకారం.. వెల్లుల్లి క్రమం తప్పకుండా తినడం వల్ల జలుబు, ఫ్లూ, ఇతర ఇన్ఫెక్షన్ల తీవ్రత తగ్గుతుంది. అధిక రక్తపోటు సైలెంట్ కిల్లర్.. అయితే.. పచ్చి వెల్లుల్లి దానిని నియంత్రణలో ఉంచడంలో సహాయపడుతుంది. వెల్లుల్లి రక్త నాళాలను సడలించి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందని, తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. వెల్లుల్లి హృదయ సంబంధ సమస్యలను నివారించడంలో ప్రభావవంతంగా ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.. మంచి కొలెస్ట్రాల్‌ను స్థిరంగా ఉంచుతుంది.. తద్వారా మొత్తం గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. మన శరీరం నిరంతరం ఆహారం, కాలుష్యం, ఇతర వనరుల నుండి విష పదార్థాలకు గురవుతూ ఉంటుంది. పచ్చి వెల్లుల్లి హానికరమైన పదార్థాలను బయటకు పంపడం ద్వారా మీ కాలేయాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. ఇందులో సల్ఫర్ సమ్మేళనాలు కూడా ఉంటాయి. ఇవి హెవీ మెటల్ పాయిజనింగ్ నుంచి రక్షించాయి. కాలేయం, మూత్రపిండాలు వంటి అవయవాలకు జరిగే నష్టాన్ని తగ్గిస్తాయి. ఆరోగ్యకరమైన ప్రేగు మొత్తం ఆరోగ్యానికి చాలా ముఖ్యం. వెల్లుల్లి జీర్ణక్రియను మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతుంది, ఇది మీ శరీరం ఆహారాన్ని మరింత సమర్థవంతంగా జీర్ణం చేసుకోవడానికి సహాయపడుతుంది. అలాగే, దాని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు హానికరమైన గట్ బాక్టీరియాను నియంత్రణలో ఉంచుతాయి. మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు మద్దతు ఇస్తాయి. డాక్టర్ బన్సాల్ ప్రకారం.. వెల్లుల్లిలో ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ ఫ్రీ రాడికల్స్ కణాల నష్టం.. వృద్ధాప్యానికి కారణమవుతాయి. పచ్చి వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కడుపు.. కొలొరెక్టల్ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. ఇది కణ ఉత్పరివర్తనను నిరోధిస్తుంది. కణితి పెరుగుదలను నెమ్మదిస్తుంది. పచ్చి వెల్లుల్లి రెండు రెబ్బలను ఉదయాన్నే తింటే చాలా మంచిది.. అయితే.. పచ్చి వెల్లుల్లి ఘాటైన రుచి మీకు నచ్చకపోతే.. ఈ చిట్కాలను అనుసరించండి. దానిని కోసి లేదా చూర్ణం చేసి తినడానికి ముందు 10 నిమిషాలు అలాగే ఉంచండి. ఇది అల్లిసిన్ మొత్తాన్ని సక్రియం చేస్తుంది. ఘాటైన రుచిని సమతుల్యం చేయడానికి తేనెతో కలపండి. తేలికపాటి రుచి కోసం స్మూతీలు లేదా సలాడ్లలో జోడించండి.

# నిద్రలో అకస్మాత్తుగా ఊపిరి ఆగిపోయినట్లు అనిపిస్తుందా?



ఇది నిశబ్దంగా మన నిద్రను భంగం కలిగిస్తుంది. తద్వారా దీర్ఘకాలిక అలసటకు దారితీస్తుంది. శ్వాస అకస్మాత్తుగా ఆగిపోయినప్పుడు వెంటనే మెలకువ వచ్చేస్తుంది. సరైన నిద్ర లభించదు. ఫలితంగా, పొద్దున్నే లేచిన తర్వాత తలనొప్పిగా ఉండడం, నీరసం, మూడ్ సరిగా ఉండకపోవడం. నిద్ర లేమికీ, శారీరక మానసిక ఆరోగ్యానికీ మధ్య ఉన్న సంబంధం గురించి అవగాహన ఏర్పడవలసిన అవసరాన్ని గతంలో కరోనా మహమ్మారి తెలియజేసింది. ఈ రోజుల్లో చాలా మందికి రకరకాల అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రతి ఒక్కరికి నిద్ర అవసరం. నిద్రలేమి వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. ప్రతి ఒక్కరికి సరైన నిద్ర లేకుంటే దయాబెటిస్‌తో పాటు కార్డియో వాస్క్యులర్ డిసీజెస్, బ్లడ్ ప్రెషర్ ఇష్యూస్, మెంటల్ హెల్త్ ఇష్యూస్ వంటివాటికి కారణం కావచ్చు. నిద్రిస్తున్న సమయంలో గొంతు భాగంలో ఉన్న కండరాలు ఎక్కువగా రిలాక్స్ అవుతాయి. దీంతో నాలుక లేదా టాన్సిల్స్ లాంటి మృదు కణ జాలాలు ఉండే భాగాలు గాలి వెళ్లే ద్వారాన్ని అడ్డుకుంటాయి. దీన్నే అబ్?స్ట్రక్టివ్? స్లీప్? అప్నియా అంటాం. ఈ బ్లాకేజీ కండిషన్? కొన్ని సెకండ్ల నుంచి ఒక నిమిషం పాటు ఉంటుంది. ఈ సమయంలో మెదడుకు ఆక్సిజన్ తక్కువ అందుతుంది. అలాగే ఊపిరి పీల్చుకోవడంలో ఇబ్బందిగా మారుతుంది. ఇది కొన్ని క్షణాలపాటే ఉండడం వల్ల దీనిని పెద్దగా ఎవరు గమనించి ఉండదరు. ఇది గాఢనిద్రలోకి వెళ్లకుండా అప్పుడప్పుడు అకస్మాత్తుగా మెలకువ వస్తూ ఉంటుంది. తద్వారా శరీరానికి సరిపడా నిద్ర ఉండదు. ఊపిరి తీసుకోవడంలో కలిగే ఈ ఇబ్బందులు లేదా అప్నియాలు ఒక్కరాత్రిలోనే పది నుంచి వందలసార్లు కూడా వస్తాయి. చాలా మందికి నిద్రలో గురక వస్తుంటుంది. దీని వల్ల చాలా మందికి ఇబ్బందిగా ఉంటుంది. దాంతో పక్కనవాళ్లు ఇబ్బంది పడడం సహజం. కానీ, గురక వల్ల ఎంతసేపు నిద్రపోయినా వాళ్లకు విశ్రాంతి తీసుకున్నట్టు అనిపించదు. కానీ, ఈ సమస్యను చాలామంది గుర్తించరు. తమంతట తాముగా గుర్తించలేరు కూడా. దీనిని అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా (ఒఎస్?ఎ) అంటారు. ఇది నిశబ్దంగా మన నిద్రను భంగం కలిగిస్తుంది. తద్వారా దీర్ఘకాలిక అలసటకు దారితీస్తుంది. శ్వాస అకస్మాత్తుగా ఆగిపోయినప్పుడు వెంటనే మెలకువ వచ్చేస్తుంది.

సరైన నిద్ర లభించదు. ఫలితంగా, పొద్దున్నే లేచిన తర్వాత తలనొప్పిగా ఉండడం, నీరసం, మూడ్ సరిగా ఉండకపోవడం, డిప్రెషన్ వంటివి కూడా కలుగవచ్చు. నిద్ర లేమి సమస్య పెరుగుతున్న కొద్దీ బ్రెయిన్ తో చేసే పనుల్లో సామర్థ్యం తగ్గుతుందని తెలుస్తోంది. పైగా రోజులు గడిచే కొద్దీ ఇది ఇంకా పెరుగుతూనే ఉంటుంది. అంతేకాదు మున్ముందు మరిన్ని సమస్యలు చుట్టుముట్టే ప్రమాదం ఉందని, ఇదో సంకేతామని వైద్యులు చెబుతున్నారు. కానీ మన శరీరంలో అప్పుడప్పుడు ఏర్పటే సంకేతాలను అర్థం చేసుకుంటే జీవితాన్ని మరింత ముందుకు తీసుకెళ్లవచ్చని వైద్యులు చెబుతున్నారు.

# అల్లం-నిమ్మకాయ టీతో ఆ సమస్యలకు చెక్..



కొంతమంది తిన్న తర్వాత కడుపులో అసౌకర్యానికి గురవుతారు. కడుపు ఫుల్ అయినప్పుడు లేదా కారంగా ఉండే ఆహారం తిన్నప్పుడు ఇలాంటి సమస్య తలెత్తుతుంది. కానీ అలాంటి సమయంలో మీ కడుపును కూల్ చేయడానికి, ఆహారాన్ని వేగంగా జీర్ణం చేయడానికి కొన్ని మార్గాలు ఉన్నాయి. అల్లం-నిమ్మకాయ టీ అనేది రుచికరమైన, ఆరోగ్యకరమైన డ్రింక్. ఇది అనేక ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో, నొప్పి నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. అల్లం-నిమ్మకాయ టీ ఈ సమస్యలకు చక్కని పరిష్కారం. జీర్ణక్రియకు సహాయపడటం నుండి రోగనిరోధక శక్తిని పెంచడం వరకు ఈ టీ ఉపయోగపడుతుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కూడా మంచిది. ఆమ్లతను తగ్గించడానికి, బరువు తగ్గడానికి లేదా కడుపులో కలిగే ఏదైనా అసౌకర్యాన్ని తొలగించడానికి అల్లం-నిమ్మకాయ టీ చాలా బాగా పనిచేస్తుంది. అల్లం జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తుంది. గ్యాస్, విరేచనాలు, ఆమ్లత్వం వంటి సమస్యలను తగ్గిస్తుంది. నిమ్మకాయ కాలేయాన్ని డిటాక్సిఫై చేయడంలో, పిత్త ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇది కొవ్వులను మరింత సమర్థవంతంగా తొలగించడంలో కూడా సహాయపడుతుంది. కలిపి తీసుకున్నప్పుడు, ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. భోజనం తర్వాత బద్ధకాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది చాలా మంచిది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. అల్లం జీవక్రియను పెంచుతుంది. శరీరం కొవ్వును మరింత సమర్థవంతంగా కరిగించడానికి సహాయపడుతుంది. సిట్రిక్ యాసిడ్ అధికంగా ఉండే నిమ్మకాయ డిటాక్సిఫైకి మద్దతు ఇస్తుంది. కోరికలను నియంత్రిస్తుంది. భోజనం తర్వాత క్రమం తప్పకుండా తీసుకుంటే, ఇది ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి మీకు సహాయపడుతుంది. చలికాలంలో లేదా అతిగా తిన్న తర్వాత మనం తరచుగా నీరు త్రాగడం మర్చిపోతాము. అల్లం-నిమ్మకాయ టీ హైడ్రేషన్‌ను పెంచడంతో పాటు అదనపు ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా శీతాకాలంలో దాహం తక్కువగా ఉన్నప్పుడు, ద్రవ సమతుల్యతను కాపాడుతుంది. డీహైడ్రేషన్ ప్రమాదాన్ని



# రాత్రిపూట పెరుగు తింటే సమస్యలా..?

పెరుగు శరీరానికి మంచిది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, పేగు ఆరోగ్యానికి పెరుగు మంచిది. పెరుగులో కాల్షియం, ప్రోటీన్ కూడా అధికంగా ఉంటాయి. ఇది ఎముకలు, కండరాలకు ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ రాత్రిపూట పెరుగు తినవచ్చా..? ఆహార నియంత్రణ ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన అంశం. మనం చాలా రుచికరమైన ఆహారాలను తగ్గించాల్సి రావచ్చు. రాత్రిపూట పెరుగు తినడం కూడా నివారించాల్సిన వాటిలో ఒకటి. పెరుగు చాలా మందికి ఇష్టం. అన్నింటికంటే, ఒక కప్ పెరుగు తినాలని ప్రతి ఒక్కరికి ఉంటుంది.

కానీ రాత్రిపూట పెరుగు తినడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. రాత్రిపూట పెరుగు తినడం వల్ల జీర్ణ సమస్యలు ఉన్నవారికి మరిన్ని సమస్యలు రావచ్చు. ఇందులో కొవ్వు, ప్రోటీన్ ఉంటాయి. రాత్రిపూట జీవక్రియ తక్కువగా ఉంటుంది కాబట్టి, జీర్ణం కావడం కూడా కష్టం.ఆయుర్వేదం ప్రకారం.. పెరుగు శరీరంలో కఫాన్ని పెంచుతుంది. కఫం సాధారణంగా రాత్రిపూట ఎక్కువగా కనిపిస్తుంది. ఈ సందర్భంలో పెరుగుతో తినడం వల్ల మరిన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ సమస్యలు అందరికీ ఒకేలా ఉండకపోవచ్చు. ఉబ్బసం, దగ్గు, జలుబు ఉన్నవారు రాత్రిపూట పెరుగు తినకుండా ఉండాలి.

ఉదయం లేదా భోజనంతో పెరుగు తినడం ఉత్తమం. సరైన సమయంలో తీసుకుంటే పెరుగు శరీరానికి మంచిది. పెరుగు జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, పేగు ఆరోగ్యాన్ని పెంచడానికి మంచిది. పెరుగులో కాల్షియం, ప్రోటీన్ కూడా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలు, కండరాలకు ప్రయోజనకరంగా ఉంటుంది. పెరుగు జుట్టు, చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. పెరుగు ప్రోబయోటిక్స్‌కు కూడా మూలం. ఇంట్లో తయారుచేసిన తాజా పెరుగు తీసుకోవడం మంచిది. పెరుగు సాధారణంగా అందరికీ ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, పాల ఉత్పత్తులకు అలెర్జీ ఉన్నవారు దీనిని నివారించడం మంచిది. మూత్రపిండాల సమస్యలు లేదా అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు పెరుగును మితంగా మాత్రమే తినాలి.

# వర్షాకాలంలో ఆకుకూరలు తింటున్నారా..?



ఆకుకూరలు ఆరోగ్యానికి మంచివనే విషయం దాదాపు అందరికీ తెలిసిందే. ఆకు కూరలలో మన ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు నిండి ఉంటాయి. అందుకే నిత్యం ఏదో ఒక ఆకుకూరను ఆహారంలో భాగం చేసుకోవాలని నిపుణులు చెబుతుంటారు. అయితే, వర్షాకాలంలో ఆకు కూరలు తినటం మంచిదేనా..? వర్షాకాలంలో ఆకుకూరలు తినకూడదని ఇంట్లో పెద్దలు తరచూ చెబుతుంటారు. వర్షాకాలంలో ఆకు కూరలు తింటే కడుపు నొప్పి, విరేచనాలు అవుతాయని చెబుతుంటారు. అయితే, ఇవన్నీ అపోహలు మాత్రమే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కూరగాయలతో పోలిస్తే ఆకుకూరలు భూమికి దగ్గరగా పెరుగుతాయి. వర్షపు జల్లుల వల్ల బ్యాక్టీరియా, ఫంగస్ సులభంగా వృద్ధి చెందుతాయి. అంతేకాకుండా ఆకుకూరలపై మట్టి, కీటకాలు లేదా వాటి గుడ్లు ఉండే అవకాశం ఉంటుంది. కాబట్టి వీటన్నింటిని కారణాలుగా పేర్కొంటూ ఆకుకూరలు తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయని చెబుతుంటారు. వర్షాకాలంలో మన శరీరానికి అవసరమయ్యే కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, పోలిక్ ఆమ్లాలు ఆకుకూరల నుంచి ఎక్కువ మొత్తంలో లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే, రోజువారీ ఆహారంలో 50 గ్రాముల చొప్పున ఏదో ఒక ఆకుకూరని చేర్చుకోవాలని సూచిస్తున్నారు. ఆకు కూరలు వండేముందు ఉప్పు లేదా వెనిగర్ కలిపిన నీటితో రెండు లేదా మూడు సార్లు బాగా కడిగి ఎక్కువసేపు ఉడికించాలని నిపుణులు చెబుతున్నారు. ఈ కాలంలో పచ్చి ఆకుకూరలు తినడం కంటే, వాటిని బాగా ఉడికించి తినడం మంచిదని, ఇలా చేయడం వల్ల అందులో ఉండే సూక్ష్మజీవులు నశిస్తాయని చెబుతున్నారు. ఆకులు కొనే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మురికిగా లేదా వాడిపోయిన వాటిని కొనుగోలు చేయకుండా, తాజాగా కనిపించే ఆకుకూరలనే ఎంచుకోవాలని సలహా ఇస్తున్నారు. వీలైతే సేంద్రీయ పద్ధతిలో పండించిన ఆకుకూరలను ఎంచుకోవడం మంచిదని, ఎందుకంటే వాటిపై రసాయన అవశేషాలు తక్కువగా ఉంటాయని పేర్కొన్నారు.

## కార్మిక పోరాటాలకు నియంతలు గద్దె దిగాల్సిందే : ఎస్.వీరయ్య




రామన్నపేట, నవంబర్ 08 : కార్మిక వర్గం సంఘటితంగా తిరగబడితే ఎంతటి నియంతలైనా గద్దె దిగాల్సిందేనని ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా జరిగే పరిణామలను చూస్తే అర్ధం అవుతుందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య పిలుపునిచ్చారు. రామన్నపేట మండల కేంద్రంలో స్థానిక మల్లికార్జున ఫంక్షన్ హాల్‌లో సీఐటీయూ జిల్లా నాలుగో మహాసభలు ఉత్సహ పూరితంగా జరిగాయి. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 300 మంది 17 మండలాల నుండి వివిధ రంగాల నుండి కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రారంభ సూచికగా అరుణ పాతాకాన్ని జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు ఆవిష్కరించగా నాయకత్వం, ప్రతినిధులు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎస్.వీరయ్య మాట్లాడుతూ.. ప్రపంచాన్ని ఆయుధ సంపత్తితో శాసిస్తున్న అమెరికా న్యూయార్క్ నగరంలో కార్మికుల పక్షపాతి జోహ్రాన్ మాందనీ విజయం, ఇటీవల శ్రీలంకలో జరిగిన ఎన్నికల్లో దిస నాయకే విజయం పెట్టుబడిదారులకు చెంపపెట్టు అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందని దేశాన్ని అదాని–అంబానిలకు తాకట్టు పెట్టిందని దుయ్యబట్టారు. న్యూయార్క్, శ్రీలంక స్ఫూర్తితో కార్మిక వర్గం మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్ మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తెచ్చిన పని గంటల విధానాన్ని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని బీజేపీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి కార్మికుల విషయంలో తేడా లేదన్నారు. అనంతరం జిల్లా మహాసభలో జిల్లా వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాట కార్యాచరణకు పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గొరిగే సోములు, ఎండీ.పాషా, చిలువేరు రమా కుమారి, దోనూరి నర్సిరెడ్డి, తుర్కపల్లి సురేందర్, బొడ్డుపల్లి వెంకటేశం, సుబ్బురు సత్యనారాయణ, పైళ్ల గణపతి రెడ్డి, మాయ కృష్ణ, నకిరేకంటి రాము, ఆడిమూలం నందీశ్వర్, స్వప్న, కోట సంధ్యారాణి, బందెల భిక్షం, అప్పం సురేందర్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్ మాదిగ



నకిరేకల : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ మీద దాడి జరిగి నెల రోజులు కావస్తున్న ఇప్పటికీ కేసులు నమోదు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 17న ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఢిల్లీలో పెద్ద ఎత్తున దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్ మాదిగ, ఎంఎస్‌పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ అలాగే అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం ఎన్ఎస్ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందన్నారు. ఈ దాడి జరిగి నెల రోజుల కావస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ గారి స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండే వారా? అని ప్రశ్నించారు. అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ గారి మీద జరిగిన దాడి దళితులపైన జరిగిన దాడిగా చూస్తున్నామన్నారు. దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందన్నారు. అందుకే ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించారు. న్యాయవ్యవస్థ, జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు స్వీకరించకుండా కుల వివక్షతను పక్షపాతాన్ని చూపాయన్నారు. అందుకే గవాయిపై దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామన్నారు. కానీ 12 రోజులుగా ఎదురుచూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదన్నారు. కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి. నిందితుడిని అరెస్ట్ చేసి జైలులో పెట్టాలి. అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా సహించేది లేదన్నారు. చీఫ్ జస్టిస్ పై దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 17న ఛలో ఢిల్లీ "దళితుల ఆత్మగౌరవ ర్యాలీ" నిర్వహిస్తామని, ఈ ర్యాలీలో ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, భువనగిరి జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్ మాదిగ, ఎంఎస్‌పీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజయ్య మాదిగ, భువనగిరి జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగ, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాదిగ, మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేపాక వెంకన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు, ఎంఎస్‌పీ జాతీయ నాయకులు మాచర్ల సైదులు మాదిగ, రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కములమ్మ, ఎంఎస్‌పీ నల్లగొండ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, మడుపు శ్రీనివాస్ మాదిగ, మాచర్ల సుదర్శన్, వంగూరి ప్రసాద్, గాదె రాజు, కారుపాటి అంబేద్కర్, నకిరేకంటి వెంకటరత్నం, బట్ట శ్రీను, నల్ల స్వామి, బాకీ వెంకన్న పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా, సెక్స్ రాకెట్ ముఠా గుట్టురట్టు.. కోటి నగదు, లగ్జరీ కార్లు స్వాధీనం



కోల్‌కతా: మానవ అక్రమ రవాణా ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. బార్లు, హోటల్స్‌లో సెక్స్ రాకెట్ నిర్వహిస్తున్నట్లు దర్యాప్తులో తెలుసుకున్నారు. కీలక నిందితులను అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో కోటికిపైగా డబ్బు, రెండు లగ్జరీ కార్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. (%ఎబమ్మిఅ ుతీఘటటఱఎఅఅస్త్ర ఞఎనవ్%) పశ్చిమ బెంగాల్‌లో ఈ సంఘటన జరిగింది. మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు ఏకకాలంలో దాడులు చేశారు. కోల్‌కతా, సిలిగురి, ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బిధాన్‌నగర్‌లో ఎనిమిది ప్రాంగణాలను తనిఖీ చేశారు. రూ.1.01 కోట్లకు పైగా నగదు, రెండు లగ్జరీ కార్లైన ల్యాండ్ రోవర్ డిఫెండర్, జాగ్వార్, డిజిటల్ పరికరాలు, ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ నిధుల కోసం వినియోగించిన పలు బ్యాంకు ఖాతాలను గుర్తించారు. కాగా, మానవ అక్రమ రవాణాతో పాటు సెక్స్ రాకెట్ నిర్వహిస్తున్నట్లు అధికారుల దర్యాప్తులో తెలిసింది. హోటల్స్, డ్యాన్స్ బార్స్‌లో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సంబంధించిన చెల్లింపుల కోసం 'ప్లాస్టిక్ నోట్లను' కరెన్సీగా ఉపయోగిస్తున్నట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఉపాధి కల్పిస్తామన్న తప్పుడు హామీలతో మహిళలను అక్రమంగా తరలించి వారిని వ్యభిచార రొంపిలోకి దించుతున్నట్లు దర్యాప్తులో తెలుసుకున్నారు. మరోవైపు నిందితులు జగ్జిత్ సింగ్, అజ్మల్ సిద్ధిఖీ, బిష్ణు ముంద్రా, వారి సహచరులపై పోలీసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఈ కేసుల ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేసింది. నిందితుల నియంత్రణలో ఉన్న బహుళ కంపెనీల ద్వారా మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ అధికారులు ఆరోపించారు.

## వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో 'మహాలింగార్చన'



హనుమకొండ చౌరస్తా, : చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో సంకటహర చతుర్థి నిత్యాన్నిహిక కార్యక్రమాలు నిర్వర్తించారు. ప్రముఖ శివభక్తుడు సతీష్‌కుమార్ దంపతుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో వేయ్యిమంది భక్తులకు కార్తీక సమారాదన దేవతా వృక్షాల దగ్గర మారేడు, జమ్మి, ఉసిరిక, రావి చెట్ల దగ్గర భక్తులు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు కార్తిక దామోదరః అంటూ అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంకాలం ఉత్తిష్ఠిగణపతికి పంచామృతాలతో, నవరసాలతో గణపతి అభిషేకం నిర్వర్తించి, గరికపూజ, పుష్పార్చన నీరాజన మంత్రపుష్పం అనంతరం ఆలయ నాట్య మంటపంలో 11 మంది వేదపండితుల ఆధ్వర్యంలో 'మహాలింగార్చన' పుట్టమట్టితో తయారు చేసిన 1000 శివలింగాలకు చెరుకు రసం, నెయ్యి, తేనే, చక్కెర, బిల్వఫలాలు, కొబ్బరినీళ్లు, నవరత్నజలం, పసుపునీళ్లు, నువ్వులనూనె, పుష్పోదక జలం, బిల్వజలం, రుద్రాక్ష ఉదకం, గరికవట్టివేరు, కస్తూరి పరిమిళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వర్తించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. రాత్రి ఆలయ ప్రాంగణంలో మహిళలందరూ దీపాలు వెలిగించుకున్నారు. వైదిక కార్యక్రమాల ఆలయ వేదపండితులు గంగు మణికంఠశర్మ, ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, వేద పండితులు జ్యోతిభరత్‌శర్మ, ప్రసాద్‌శర్మ, రిషిశర్మ, అశ్రిత్‌శర్మ, కృష్ణశర్మ, ప్రద్యుమ్నశర్మ నిర్వహించారు. ఆలయ ఉద్యోగులు ఎన్.మధుకర్, రామకృష్ణ, రజిత భక్తులకు సేవలందించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి డి.అనిల్‌కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పోతాయిపల్లి జడ్పీ విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

### 17 ఏళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు



కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం పోతాయిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007–08 చదివిన పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయంగా కలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో కలుసుకున్న పాత స్నేహితులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. యోగక్షేమాలను ఆరా తీయడంతో పాటు ఎవరెవరు ఏం చేస్తున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆటపాటలతో రోజంతా సందడిగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతస్థాయికి ఎదగడానికి కారణమైన ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు.

## హెల్మెట్ ధరించనందుకు.. రూ.21 లక్షల జరిమానా



లక్నో: ఒక వ్యక్తి స్కూటీ నడిపాడు. ట్రాఫిక్ పోలీసులు అతడ్ని ఆపారు. హెల్మెట్ ధరించనందుకు ఏకంగా రూ.21 లక్షల జరిమానా విధించారు. ఈ చలానా చూసి ఆ వ్యక్తి షాక్ అయ్యాడు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నవంబర్ 4న అన్మోల్ సింఘాల్ తన స్కూటీపై బయటకు వెళ్లాడు. న్యూ మండి ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులు అతడ్ని తనిఖీ చేశారు. హెల్మెట్ ధరించనందుకు జరిమానా విధించారు. కాగా, లక్ష ఖరీదైన స్కూటీకి రూ.20,74,000 జరిమానా విధించిన చలానా చూసి అన్మోల్ సింఘాల్ షాక్ అయ్యాడు. దీనిని సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో ఇది వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. జరిమానాను రూ.4,000గా సవరించారు. మరోవైపు ముజఫర్ నగర్ ట్రాఫిక్ ఎస్పీ అతుల్ చౌబే ఈ సంఘటనపై స్పందించారు. చలానా జారీ చేసిన ఎస్ఐ పొరపాటు వల్ల ఇలా జరిగినట్లు తెలిపారు. ఈ కేసులో మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 207 కింద ఫైన్ విధించినట్లు చెప్పారు. 'సెక్షన్ 207 తర్వాత 'ఎంవీ యాక్ట్' అని పేర్కొనడాన్ని ఆ ఎస్ఐ మర్చిపోయారు. దీని కారణంగా, ఈ సెక్షన్ కింద కనీస జరిమానా మొత్తం రూ. 4,000 కలిపి 20,74,000ను ఒకే సంఖ్యగా పేర్కొన్నారు' అని అన్నారు. అయితే ఆ వ్యక్తి రూ.4,000 జరిమానా మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు.

## సిమెంట్ అక్రమ తరలింపుపై విజిలెన్స్ విచారణ




రామవరం, నవంబర్ 08 : అక్రమంగా తరలించిన సిమెంట్ స్వాధీనం అంటూ గురువారం నమస్తే తెలంగాణ ఆన్‌లైన్‌లో ప్రచురితమైన కథనానికి సింగరేణి విజిలెన్స్ అధికారులు స్పందించి విచారణ చేపట్టారు. శనివారం సింగరేణి కొత్తగూడెం సివిల్ కార్యాలయం గోడౌన్ లో ఉండవలసిన సిమెంట్ ఎలా దారి మళ్లించారు అనే అంశంపై దర్యాప్తు చేపట్టారు. అంతేకాకుండా సదర్ కాంట్రాక్టర్ చెప్పిన వివరాలను లిఖిత పూర్వకంగా రాయించుకుని తీసుకున్నారు. కాంట్రాక్టర్ కి ఎంత సిమెంట్ ఇచ్చారు? ఎంత సిమెంట్ వాడాడు? పని అయిన తర్వాత గోడౌన్ లో ఎంత సిమెంటు ఉండాలి? తదితర అంశాలను అధికారులు విచారించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు ఎంతవరకు పాటించారు తదితర అంశాలను థర్డ్ పార్టీ టెస్ట్ కు సిఫార్సు చేయనున్నారు. పనికోసం కేటాయించిన సిమెంట్‌లో సుమారు 50 బస్తాల వరకు తిరిగి ఇవ్వాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. దొరికిన బస్తాలతో పాటు ఇంకా మిగిలిన సిమెంట్ ఎక్కడ ఉందనే అనే అంశాలను పరిశీలిస్తున్నారు.

## ఇంద్రేశం-దౌల్తాబాద్ రోడ్డు బాగు చేయాలంటూ సీపీఎం నిరాహార దీక్ష




పటాన్ చెరు: పటాన్ చెరు నుండి ఇంద్రేశం మీదుగా వెళ్లే దౌల్తాబాద్ ఆర్అండ్‌బీ రోడ్డును విస్తరణ చేసి, గుంతలుగా ఉన్న రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని.. డివైడర్ ఏర్పాటు చేసి సెంటర్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఎం ఆధ్వర్యంలో ఇంద్రేశం దర్గా వద్ద నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. శనివారం పటాన్ చెరు మండలంలోని ఇంద్రేశంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు వాజిద్ అలీ, పాండురంగారెడ్డి పూలమాలలు వేసి నిరాహార దీక్షను ప్రారంభించారు. సీపీఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి బీ నాగేశ్వరరావు, ఏరియా కమిటీ సభ్యులు పాండురంగారెడ్డి, వాజిద్ అలీ మాట్లాడుతూ.. ఇంద్రేశం మున్సిపల్ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి ఈ రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారన్నారు. భారీ వర్షాలకు పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణం చేసే వాహనదారులు ఎటు వెళ్లాలో తెలియడం లేదని అన్నారు. మొన్న కురిసిన భారీ వర్షాల సందర్భంగా ప్రమాదాలు జరిగాయని, చేతులు, కాళు విరిగిన సంఘటనలు ఉన్నాయన్నారు. మరమ్మత్తుల కోసం రూ.80 లక్షలు మంజూరైన ఎందుకు పనులు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. ఇంద్రేశం ప్రాంతం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ మౌళిక సదుపాయాలను కల్పించడంలో జిల్లా అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం అవుతుందని అన్నారు. కాలనీలు, అపార్ట్‌మెంట్లు, విల్లాలతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. భారీ నుంచి అతి భారీ వాహనాలు అధికలోడును తీసుకెళుతూ రోడ్లను ధ్వంసం చేస్తున్నారని అన్నారు. ఈ రోడ్డు మీద ప్రజానీకం ప్రయాణం చేయాలంటే భయాందోళనకు గురవుతున్నారన్నారు. ప్రజా ప్రతినిధులు సమస్యను పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక ఆందోళన కార్యక్రమాలు మెమోరండాలు, పాదయాత్ర, నిరాహార దీక్ష కార్యక్రమాలు అనేకం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇంద్రేశం మున్సిపల్ ప్రాంతంలో ఉన్న ప్రజానీకం సమస్యను దృష్టిలో ఉంచుకొని వెంటనే మరమ్మతులు చేపట్టి, విస్తరణ కార్యక్రమాలు ప్రారంభించాలని.. డివైడర్ ఏర్పాటు చేసి సెంటర్ లైటింగ్ సిస్టం వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**– యానాల దామోదర్ రెడ్డి**



రామన్నపేట : పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి అకాల వర్షంతో దెబ్బతిన్న పత్తిని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రామన్నపేట మండల కేంద్రంలో జరిగిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశానికి దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సిపిఐ 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఖమ్మం బహిరంగ సభ జయప్రదం కోసం హైదరాబాద్ నుండి బస్సు జాతా ప్రారంభమై ఈ నెల 20, 21న యాదాద్రి భువనగిరి జిల్లాకు చేరుకుంటున్న సందర్భంగా పార్టీ శ్రేణులు, ప్రజానాట్య మండలి కళాకారులు స్వాగతం పలికి బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎర్ర రమేశ్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండీ ఇమ్రాన్, మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, సీనియర్ కామ్రేడ్ బాలగోని మల్లయ్య, ఊట్కూరు భగవంతు, గంగాపురం వెంకటయ్య, ఊట్కూరి కృష్ణ, జగన్నాథం, పెండం రవీందర్, మీసం గాలయ్య, పట్ల నరసింహ, రచ్చ దయాకర్ పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల వద్ద సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో**



ఓయూ(ప్రశ్న న్యూస్) ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కేక్ కట్ చేసి అనంతరం మొక్కలు నాటారు. తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడచిన పదేళ్లలో జరగని అభివృద్ధిని సీఎం రేవంత్ రెడ్డి 22 నెలల కాలంలో చేసి చూపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుద్యోగులకు 70000 ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. వీలైనంత తొందరలో ఖాళీలను భర్తీ చేస్తానని మాట కూడా రేవంత్ రెడ్డి ఇచ్చారని గుర్తుచేశారు. అలాగే గతంలో ఓయూలో పర్యటించినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ఓయూ అభివృద్ధికి 1000 కోట్ల రూపాయల నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భీమ్ రావు నాయక్ కాంగ్రెస్ ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్, అరుణ్, కరుణాకర్, రమేష్, రాజేందర్, శివ, ప్రణయ్, శ్రీనివాస్, సంతోష్, మహేష్, నరేష్, బాలు, కుమార్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# భూదురాక్రమణపై చట్టపరమైన చర్యలు తీసుకోండి


# కలెక్టర్ కు ఎమ్మెల్యే సంజయ్ లేఖ

**-ప్రభుత్వ స్థలాలను వెంటనే స్వాధీనం చేసుకోవాలి**

**-6 రోజుల క్రితం విచారణ కమిటీని వేసిన కలెక్టర్ సత్య ప్రసాద్**

**-కొత్తబస్టాండ్ సర్కిల్ లోగల సర్వే నం.138 కొలతలు షురూ చేసిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్**

**-ప్రభుత్వాన్ని,న్యాయస్థానాన్ని మోసం చేస్తున్నారని జగిత్యాల జిల్లా ప్రజలు, ప్రజా సంఘాలు, నాయకులు ఆరోపిస్తున్నారు**




జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణ నడిరోడ్డున కొత్తబస్టాండ్ సర్కిల్ లోగల సర్వే నం.138 లో ఉన్న 20 గుంటల భూమి దురాక్రమణ గురించి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ శనివారం నాడు జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్ కు లేఖ రాశారని తెలిపారు. జగిత్యాల పట్టణ కొత్తబస్టాండ్ సర్కిల్ లోగల సర్వే నం.138 , ఇతర సర్వే నంబర్లలో
పెట్రోల్ బంకు, దుకాణాలు, బార్లు ఉన్నవి. ఈ 138 ,ఇతర సర్వే నంబర్లలో భూదురాక్రమణ సంబంధించి తగిన విచారణ జరిపించగలరని పేర్కొన్నారు. విచారణలో ప్రభుత్వ స్థల భూదురాక్రమణకు లోనైతే పెట్రోల్ బంకు, దుకాణాలు, బార్లు ఉన్న స్థలాలను వెంటనే స్వాధీనం చేసుకోవాలని, భూదురాక్రమణకు పాల్పడిన వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ లేఖలో పేర్కొన్నారు.

### 6 రోజుల క్రితం విచారణ కమిటీని వేసిన కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల పట్టణ నడిరోడ్డున కొత్తబస్టాండ్ సర్కిల్ లోగల సర్వే నం.138 లో ఉన్న 20 గుంటల భూమి సుమారు 100 కోట్ల విలువగల ప్రభుత్వ ఆస్తిని, రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులకు భిన్నంగా అక్రమంగా ఎన్నో ఏళ్లుగా కబ్జా చేయడమే కాకుండా పట్టణ అభివృద్ధికి ఆటంకంగా నిలిచి ఎన్నో ప్రమాదాలకు కారణం అయ్యి అటు ప్రభుత్వాన్ని, జగిత్యాల కలెక్టర్ ను, ఎమ్మెల్యేను, ఇటు న్యాయస్థానాన్ని మోసం చేస్తున్న విషయం ఈ మధ్యనే వెలుగులోకి వచ్చింది. అయితే ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని జగిత్యాల జిల్లా ప్రజలు, ప్రజా సంఘాలు, నాయకులు కోరుతున్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ను కోరడం జరిగింది. దీనికి సంబంధించి నిత్యము అనేక వార్తా పత్రికల్లో, వార్తా ఛానళ్లలో రావడం జరిగింది. దీనికి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ స్పందించారు. జగిత్యాల అదనపు కలెక్టర్ రాజాగౌడ్ నేతృత్వంలోని విచారణ కమిటీని వేశారు.మున్సిపల్ భూమి ఆక్రమణపై పూర్తి విచారణ జరిపి నివేదికను అందజేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) రాజాగౌడ్‌ను కమిటీ చైర్మన్‌గా, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, అర్బన్ తహసీల్దార్ రాంమోహన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందనను సభ్యులుగా నియమించారు. మూడు నాలుగు రోజుల వ్యవధిలో మున్సిపాలిటీకి సంబంధించిన 20 గుంటల భూమిపై సంపూర్ణ విచారణను జరిపి నివేదికను అందించాలని ఆదేశించడంతోపాటు అదనపు కలెక్టర్ , రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు సూచనలు చేశారు. ఇప్పటికి 6 రోజులు గడిచింది. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ కొత్త బస్టాండ్ సర్కిల్ సర్వే నం.138 కొలతలు షురూ చేసారు.

### పెట్రోల్ బంకు ప్రజల ప్రాణాలకు ప్రమాదం మారింది

జగిత్యాల పట్టణ కొత్తబస్టాండ్ కూడలిలో నడి రోడ్డున గల పెట్రోల్ బంకు ప్రజల ప్రాణాలకు ప్రమాదం మారిందని ప్రజలు, ప్రజా సంఘాలు అంటున్నాయి.నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ భద్రతా నిబంధనలు కు విరుద్ధంగా పెట్రోల్ బంకులు రోడ్డుకు అడ్డంగా ఉండరాదు. నివాస ప్రాంతాలకు,సున్నితమైన ప్రదేశాలకు నిర్దిష్ట దూరంలో ఉండాలి.పెట్రోల్ బంకులు అత్యంత సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలి. పెట్రోల్ మండే ఆవిరిని విడుదల చేస్తుంది.గాలితో కలిపినప్పుడు,ఈ ఆవిరి మండే వాతావరణాన్ని ఏర్పరిచి తక్షణమే పేలిపోతుంది.

# కీసరలో పోలీసుల దౌర్జన్యం

**మట్టి తరలింపులో వివాదం, పోలీసుల దాడి**


**9 గొర్రెలు, బైక్ లు మాయం. న్యాయం చేయాలని బాధితుల డిమాండ్**




కీసర( ప్రశ్న న్యూస్) మట్టి తరలింపు విషయంలో అధికారులు తన కుటుంభసభ్యులపై దాడిచేసి దుర్భాషలాడిన పోలీసులపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకుని తనకు తగిన న్యాయం చేకూర్చాలని అంకిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన రైతు కొండా కనకరాజు డిమాండ్ చేశారు. శనివారం కీసరలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంచలన ఆరోపణలు చేశారు. తన వ్యవసాయ క్షేత్రం వద్ద మట్టి తరలింపు విషయంలో పోలీసులు అమానుషంగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అంకిరెడ్డి పల్లిలోని సర్వే నంబర్ 412 తన వ్యవసాయ భూమిలోని బండరాళ్లను చదును చేసి మరో పోలంలోకితన అవసరం నిమిత్తం మట్టిని తరలిస్తున్న సమయంలో పోలీసులు అక్రమంగా అడ్డుకుని దౌర్జన్యంగా వ్యవహరించి తన తల్లిని, బావపై దుర్భాషలాడి హంగామా చేశారనీ కనకరాజు ఆరోపించారు. తాను దైవదర్శణానికి వెళ్లిన సయంలో వచ్చి తన పొ లంలో చొరబడిన పోలీసులు తన తల్లి సుగుణమ్మ, బావ సాయిరాం, డ్రైవర్లపై దాడి చేసి, దుర్భాషలాడారని ఆరోపించారు. ఈ దాడి కారణంగా అక్కడ ఉన్న గొర్రెల మంద చెల్లాచెదురై, తొక్కిసలాట జరిగిందని, ఈ ఘటనలో మొత్తం 9 గొర్రెలు, మూడు ద్విచక్రవాహనాలు కనిపించకుండా పోయాయని రాజు తల్లి సుగుణమ్మ కన్నీటి పర్యంతమయ్యారు. వ్యవసాయ క్షేత్రంలో సొంత పనులకే మట్టిని తరలిస్తుంటే పోలీసులు జోక్యం చేసుకుని దాడి చేయడం అన్యాయమని, అక్రమంగా దాడి చేసిన పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలని, తమకు జరిగిన నష్టానికి న్యాయం చేయాలని కొండా కనకరాజు డిమాండ్ చేశారు. తన వ్యవసాయక్షేత్రంలోని గొర్రలు, బైక్ ల గురించి పోలీసులను అడిగితే సమాదానం చెప్పడం లేదని, సీసీ కెమెరాలను పరిశీలించాలని అడిగితే విద్యుత్ బకాయిల కారణంగా సీసీకెమెరాలను పనిచేయటం లేదని నిర్లక్ష్యంగా సమాదానం చెప్పడం ఎంతవరకు సమంజసమని కనకరాజు ప్రశ్నించారు. మట్టితవ్వకాల్లో మామూళ్లు....లక్షల్లో... మట్టి తవ్వకాల సయంలో అధికారులు అందినకాడికి దండుకుంటునే తనపై అక్రమ కేసులు బనాయిస్తూ కుటుంభసభ్యులపై దాడిచేయటం, దుర్భాషలాడటమేమిటనీ ప్రశ్నించారు. పోలీసులు, రెవిన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు మామూళ్లు దండిగా తీసుకుంటూ తనపై దౌర్జన్యం చేయడం అమానుషమన్నారు. పోలీసులకు డబ్బులివ్వనిదే మట్టి లారీలు కదలవన్నారు. తాను అధికారులకిచ్చిన లక్షలాధి రూపాయల వివరాలన్ని సాక్షాలతో బట్టబయలు చేస్తానన్నారు.

# వాహన తనిఖీలో నిషేధిత గుడుంబా పట్టివేత - కేసు నమోదు

**- వేములవాడ రూరల్ ఎస్ఐ : చల్లా వెంకట్రాజం**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలం,వట్టెంల వద్ద పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీలలో నిషేధిత గుడుంబా పట్టుబడింది. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ వాహన తనిఖీ సందర్భంగా నమిలిగుండుపల్లి గ్రామానికి చెందిన పల్లెపు మల్లేశం వద్ద నుండి 3 లీటర్ల నిషేధిత గుడుంబా లభ్యం కాగా,అతని వద్ద ఉన్న మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.గుడుంబా తయారీ, రవాణా,వినియోగం నేరమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమాలను గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ వెంకట్రాజం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా పూజలందుకున్న గణనాథుడు

**- సంకటాలు తొలిగించే సంకష్ట హర చతుర్థి**

**- చతుర్థి పూజలందుకున్న గణపతి**

**- ఆలయంలో పండుగ వాతావరణం**



మంథని (ప్రశ్న న్యూస్) సంకటహర చతుర్థి పర్వదినమున పురస్కరించుకొని శనివారం గణ నాథుడు ఘనంగా పూజలందు కున్నాడు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సంకటాలు తొలగించే సంకటహర చతుర్థి దీక్షతో భక్తులు పునీతులు అవుతున్నారు. కార్తీక మాసంలో వచ్చిన సంకటహర చతుర్థి దీక్ష చేపట్టిన భక్తులతో శ్రీ విఘ్నేశ్వర స్వామిని భక్తులు దర్శించుకుని పునీతులయ్యారు. ప్రతి నెలలో ఒకసారి వచ్చే సంకటహర చతుర్థి పర్వదినం రోజున మంథనిలోని శ్రీ మహాగణపతి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. రాత్రి చంద్రోదయం అనంతరం 8.41 గంటలకు చతుర్థి దీక్ష చేపట్టిన భక్తులు చంద్రోదయం అనంతరం భోజనం చేస్తారు. మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టత సంతరించుకుంది. కార్తీక మాసంలో వచ్చిన సంకట చతుర్థి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మహాగణపతిని దర్శించుకున్నారు. సంకటహర చతుర్థి పర్వదినం రోజున శ్రీ విఘ్నేశ్వర స్వామి కి 121 మోదకుడు సమర్పించడం అలాగే దూర్వాలు సమర్పించడం ఎంతో శ్రేయస్కరం అని భక్తుల విశ్వాసం. ప్రతినిత్యం ముఖ్యంగా ప్రతి మంగళవారం ఎందరో భక్తులు ఆలయంలో మహా గణపతిని దర్శించుకొని వెళుతుంటారు. ప్రతి మంగళవారం భక్తులు విఘ్నేశ్వరుని పూజిస్తుంటారు. ముఖ్యంగా సంకటహర చతుర్థి రోజున మంథని పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. సంకటహర చతుర్థి దీక్ష పట్టిన భక్తులు రాత్రి చంద్రోదయం అనంతరం మాత్రమే ఉపవాస దీక్షను విరమిస్తారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అనేక రకాల పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారిని ఆలయ పూజారులు పల్లి సంజీవ్, పల్లి రాము ప్రత్యేకంగా అలంకరించారు.

# ముగిసిన 11 వ జోనల్ మీట్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) గత మూడు రోజులుగా మెదక్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కళాశాలలో జరుగుతున్న రాజన్న సిరిసిల్ల జోనల్ స్థాయి గేమ్స్ ముగింపు కార్యక్రమానికి మెదక్ డి.ఎస్.పి శ్రీ ప్రసన్న కుమార్ ముఖ్య అతిథి గాహాజరయ్యారు, గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందచేశారు, ఈ కార్యక్రమంలో మెదక్ ప్రిన్సిపాల్లుపద్మావతి, సత్యవతి, అనురాధ, సంధ్యారాణి, వర్గల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, వివిధ స్కూల్ ల pet,pd మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మిడ్ మానేరు డ్యాం రహదారి పరిశుభ్రతపై సిపిఎం ఆందోళన

**- రోడ్డుకిరువైపుల పిచ్చి చెట్లను తొలగించి**

**- పర్యాటకులకు ఇబ్బంది లేకుండా చూడాలి**

**- మండల సీపీఎం పార్టీ కన్వీనర్ : గురిజాల శ్రీధర్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని కొదురుపాక మిడ్ మానేరు డ్యాం పరిసర ప్రాంతం పర్యాటక కేంద్రంగా పేరుగాంచినప్పటికీ, డ్యాం పై రహదారి ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి రహదారి దృశ్యాన్ని ఆవరించి, వాహనదారులకు,పర్యాటకులకు ఇబ్బందులు కలుగుతున్నాయని సిపిఎం పార్టీ మండల శాఖ పేర్కొంది. పర్యాటకులు,గ్రామస్థులు ఈ మార్గం ద్వారా తరచూ ప్రయాణిస్తున్నారని,రహదారి పక్కన పెరిగిన మొక్కలు వాహనాల రాకపోకలకు ఆటంకంగా మారడంతో పాటు రాత్రి వేళల్లో ప్రమాదాలకు దారితీసే అవకాశముందని సిపిఎం మండల కన్వీనర్ గురిజాల శ్రీధర్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో మిడ్ మానేరు ప్రాజెక్టు ప్రత్యేక అధికారులు,జిల్లా కలెక్టర్,సంబంధిత శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని రహదారి ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించి, పర్యాటకులకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. “మిడ్ మానేరు డ్యాం పర్యాటక స్థలంగా అభివృద్ధి చెందుతున్న ఈ సమయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకూడదు. పర్యావరణ సౌందర్యం కాపాడుతూ రహదారి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి,” అని గురిజాల శ్రీధర్ అన్నారు.

# హైదరాబాదులో నిర్వహిస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు తథ్యం

**కొల్చారం మండల జడ్పిటిసి మాజీ సభ్యురాలు మేఘమాల సంతోష్ కుమార్**




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత గెలుపు తత్యమని కొల్చారం మండలం జడ్పిటిసి సభ్యురాలు మాజీ విశ్వాసం వ్యక్తం చేశారు తాము వారం రోజుల నుండి ప్రచారంలో ఉన్నామని ప్రజల నుండి టిఆర్ఎస్ పట్ల అపూర్వ స్పందన వస్తుందని దివంగత నేత జూబ్లీహిల్స్ ప్రజలకు ఎన్నో సేవలు చేశారని ఇక్కడి ప్రజలు ఆ విషయం మరిచిపోలేదని ప్రజలందరూ తప్పకుండా టిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేశామని తమతో అన్నట్లు వారు అన్నారు పోయిన సంవత్సరం ఎంత మెజారిటీ వచ్చిందో అంతకంటే ఎక్కువ ఈసారి మెజారిటీ వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు ఇక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీని భారతీయ జనతా పార్టీని నమ్మడం లేదని గౌరవ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు నడిచిన 10 సంవత్సరాల తెలంగాణకు పేరు ప్రఖ్యాతలు తెచ్చే మాట వాస్తవం కాదా అని అన్నారు తమను నమ్ముకున్న టిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ సతీమణి తప్పకుండా గెలిపిస్తామని అక్కడి ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి దాదాపు 10 15 రోజుల నుండి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని తప్పకుండా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిచి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# మండలంలో ఘనంగా వందేమాతరం గీతాలాపన.



తల్లాడ, నవంబర్ 7 (ప్రశ్నన్యూస్): మండల మేజర్ పంచాయితీ నందు ఘనంగా జరిగిన వందేమాతరం గీతాలాపన. శుక్రవారం ఉదయం 09.50 నిమిషాలకు స్థానిక మేజర్ పంచాయితీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభత్వ%శీ% .ఆదేశానుసారం వందేమాతరం గేయం రచించి నేటితో 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది... ఈ సందర్భ%శీ% గా ఎంపీడీవో ఏనుగు సురేష్ బాబు, మాట్లాడుతూ వందేమాతరం గీతాన్ని బంకించంద్ర ఛటర్జీ నంవంబర్ 7 1875 లో రచించారని తొలిసారి ఛటర్జీ వ్రాసిన ఆనంద్ మఠ్ నవలలో ప్రచురించడం జరిగిందని తెలిపారు... ఈ గీతం ద్వారా మొత్తం భారతావని స్ఫూర్తితో నింపబడింది అని ఈ స్ఫూర్తితో తోనే స్వాతంత్ర్యోద్యమంలో భారత ప్రజలు పాల్గొన్నారని తెలిపారు... ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి, మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి కృష్ణారావు, సీనియర్ అసిస్టెంట్లు మధుకర్ రెడ్డి , స్టాలిన్ , ఆర్ఐ ఖాజా మొయినుద్దీన్ , గ్రామ పంచాయితీ కార్యాలయ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు...

# సుధీర్ బాబు అంచనా మళ్ళీ తప్పిందా



టాలీవుడ్ లో చాలా తక్కువ హీరోలు మనసుని, ఒంటిని బాగా కష్టపెట్టి సినిమాలు చేస్తారు. వాళ్లలో సుధీర్ బాబుని చేర్చొచ్చు. అలాని తనేదో బెస్ట్ పెరఫార్మర్ అని చెప్పడం కాదు ఉద్దేశం. తనవరకు లోపం లేకుండా విభిన్న కథలను ఎంచుకునే ప్రయత్నమైతే చేస్తూనే ఉన్నాడు. కాకపోతే లక్కు, సక్సెస్ రెండూ కలిసి రావడం లేదు. తాజాగా వచ్చిన జటాధరకు నెగటివ్ టాక్, రివ్యూస్ వచ్చేశాయి. హారర్, డివోషన్ మిక్స్ చేసి ఏదో చెప్పాలని చూసిన దర్శకులు టేకింగ్ లోపం, విఎఫెక్స్ క్వాలిటీ, స్క్రీన్ ప్లే సమస్య, ఎగుడుదిగుడు నెరేషన్ వల్ల ప్రేక్షకులకు కనీస స్థాయి అనుభూతినివ్వలేకపోయారు. విమర్శలకు గురయ్యారు.ఈ మధ్య కాలంలో దేనికీ రానంత అన్యాయమైన రేటింగ్స్ జటాధరకు వచ్చాయి. దైవత్వం అంతర్లీనంగా ఉన్న సినిమాలకు గత కొన్నేళ్లుగా మంచి ఆదరణ దక్కుతోంది. అందులో డౌట్ లేదు. కార్తికేయ 2, కాంతార, మిరాయ్, కల్కి లాంటివి వందల కోట్లు వసూలు చేశాయి. అంత మాత్రానికే దాన్నే ట్రెండ్ గా భావించి ఎలివేషన్, ఎమోషన్ లేకుండా తీస్తే జనాలు ఆదరించరు. ఈ ప్రాధమిక సూత్రాన్ని మర్చిపోయి గుడ్డిగా వరల్డ్ బిల్డింగ్ పేరుతో ముందే రెండు భాగాలు అనేసుకుని జనాలను తక్కువంచనా వేసి ప్యాన్ ఇండియా మూవీస్ తీస్తే ఇలాంటి తిరస్కారాలు తప్పవు. జటాధర ఋజువు చేస్తోంది ఇదే.డిజాస్టర్లు అందరు హీరోలకు వస్తాయి కానీ వరసగా వస్తే మాత్రం మార్కెట్ రిస్క్ లో పడుతుంది. సుధీర్ బాబుకి మహేష్ ఫ్యాన్స్ సపోర్ట్ పెద్దగా ఏం లేదు. టాక్ బాగుంటే వస్తున్నారు తప్పించి ఓపెనింగ్ రోజే హౌస్ ఫుల్ చేయడం లేదు. ఇరవై సినిమాల ట్రాక్ రికార్డు ఉండి ఇప్పుడిలా స్ట్రగుల్ అవ్వడం కరెక్ట్ కాదు. కొన్నేళ్లలో వారసుడిని పరిచయం చేయాలని చూస్తున్న సుధీర్ బాబు ముందు తాను బలంగా ఒక మార్కెట్ ఏర్పరుచుకుంటే ఎంట్రీ టైంలో జూనియర్ కు ప్రయాణం ఈజీ అవుతుంది. తర్వాత దర్శకుడు రాహుల్ రవీంద్రన్ తో సినిమా చేయబోతున్న సుధీర్ బాబు దాంతో అయినా తాను కోరుకున్న బ్రేక్ అనుకోవాలని ఫ్యాన్స్ ఆకాంక్ష.

# శ్రీలీల అక్కడ హిట్టు కొట్టినా..



తమిళంలో స్టార్లు నటించే సినిమాలన్నీ తెలుగులో కూడా పెద్ద ఎత్తునే రిలీజవుతుంటాయి. తెలుగు మార్కెట్‌ను కూడా దృష్టిలో ఉంచుకునే బడ్జెట్, బిజినెస్ లెక్కలు వేసుకుంటూ ఉంటారు అక్కడి నిర్మాతలు. ఐతే మిగతా అన్ని సీజన్లలో తమిళ చిత్రాలకు తెలుగులో రిలీజ్ పరంగా ఏ ఇబ్బందీ ఉండదు. మంచి రిలీజ్ దొరుకుతుంది. సినిమా బాగుంటే ఓపెనింగ్స్ కూడా వస్తాయి. కొన్ని చిత్రాలకు లాంగ్ రన్ కూడా ఉంటుంది. కానీ సంక్రాంతి సమయంలో మాత్రం తమిళ చిత్రాలకు ఇక్కడ స్కోప్ ఉండదు. తెలుగు సినిమాకు బిగ్గెస్ట్ సీజన్ అయిన సంక్రాంతికి మన చిత్రాలకు థియేటర్లు సర్దుబాటు చేయడమే చాలా కష్టం. ఆ టైంలో తమిళ సినిమాలను ఇటు ట్రేడ్, అటు ప్రేక్షకులు లైట్ తీసుకుంటారు. ఒకట్రెండు సినిమాలు రిలీజైనా నామమాత్రమే.

అందులోనూ 2026 సంక్రాంతికి తమిళ సినిమాల ఊసే వినిపించడం కష్టంగా ఉంది. కానీ తమిళంలో కూడా సంక్రాంతికి గట్టి పోటీ నెలకొనబోతోంది. ఆ చిత్రాలను తెలుగులోనూ రిలీజ్ చేయాలనుకుంటున్నారు కానీ.. ఫలితం ఉండకపోవచ్చు. రాజాసాబ్, మన శంకర వరప్రసాద్, అనగనగా ఒక రాజు సంక్రాంతికి రావడం పక్కా. ఇంకా భర్తమహాశయులకు విజ్ఞప్తి, నారి నారి నడుమ మురారి కూడా రేసులో ఉన్నాయి. వాటి విషయంలో కొంత సందిగ్ధత నెలకొంది. వీటికే థియేటర్ల సర్దుబాటు కష్టం. ఇలాంటి పరిస్థితుల్లో తమిళ సినిమాలకు ఏం స్క్రీన్లు, షోలు ఇస్తారు. జనవరి 9న రాజాసాబ్‌తో పాటు రిలీజ్ కానున్న విజయ్ మూవీ జననాయకుడుకు చెప్పుకోదగ్గ రిలీజ్ ఉండొచ్చు. అది కూడా మూడు రోజులే థియేటర్లలో ఉంటుంది. 12న మన శంకర వరప్రసాద్ వచ్చాక దాన్ని పక్కన పెట్టేస్తారు. ఆ తర్వాత పోటీ తీవ్రమవుతుంది.

# స్వయంభు ఇంకా ఎంత లేటవుతుంది




యూత్ హీరో నిఖిల్ ఈ మధ్య బొత్తిగా కనిపించడం మానేశాడు. తన ప్యాన్ ఇండియా మూవీ స్వయంభు ఎప్పుడో షూటింగ్ మొదలుపెట్టుకుంది కానీ నెలలు దాటి సంవత్సరం అయిపోతున్నా ఇప్పటిదాకా విడుదల తేదీ ప్రకటించలేదు. మొన్నెప్పుడో అనౌన్స్ మెంట్ ఇస్తామనే రేంజ్ లో హడావిడి చేసి హఠాత్తుగా సైలెంటయ్యారు. దానికి సంబంధించిన ట్వీట్స్ మాయమైపోయాయి. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహించిన ఈ పీరియాడిక్ డ్రామాలో సంయుక్త మీనన్, నభ నటేష్ హీరోయిన్లుగా నటించారు. షూట్ దాదాపుగా పూర్తయ్యిందంట కానీ విఎఫెక్స్ పనులు పెండింగ్ ఉండటం వల్ల వాయిదా పడుతోందట.ఇదే సమస్య చిరంజీవి విశ్వంభరకు కూడా వచ్చింది. నిఖిల్ కు సాలిడ్ కంబ్యాక్ చాలా అవసరం. గత రెండు సినిమాలు అప్పుడో ఇప్పుడో ఎప్పుడో, స్పై దారుణంగా పోయాయి. ఎయిటీన్ పేజెస్ యావరేజ్ గా ఆడితే కార్తికేయ 2 ఒకటే సాలీడ్ బ్లాక్ బస్టర్ అనిపించుకుంది. ఇది జరిగి మూడు సంవత్సరాలు దాటింది. ఒకపక్క కిరణ్ అబ్బవరం లాంటి చిన్న హీరోలు క్రమంగా దూసుకుపోతున్నారు. ఇంకోవైపు సీనియర్లు స్పీడ్ పెంచుతున్నారు. కానీ నిఖిల్ కు అనుకోకుండా చుట్టుముట్టిన చిక్కుల వల్ల స్వయంభుతో పాటు రామ్ చరణ్ నిర్మిస్తున్న ది ఇండియా హౌస్ జాప్యానికి గురవుతోంది. వీటి సంగతలా ఉంచితే నిఖిల్ ఇలాంటి గ్రాండియర్లతో పాటు ఎంటర్ టైనర్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి సినిమాకు విజువల్ ఎఫెక్ట్స్ మీద ఆధారపడటం అంత సేఫ్ అనిపించుకోదు.

# దయచేసి ఆ సమస్యను రాజకీయం చేయడం ఆపండి



కోలీవుడ్ హీరో విశాల్ ఓ వైపు వరుస చిత్రాల్లో నటిస్తూనే మరోవైపు నడిగర్ సంఘం బిల్డింగ్ నిర్మాణ పనుల్లో బిజీగా ఉన్నారు. ఇక ఇటీవల దర్శకుడితో గొడవ ఏర్పడగా.. 'మకుటం' సినిమాని విశాల్ తెరకెక్కిస్తున్నారు. ఎంత బిజీగా ఉన్నప్పటికీ విశాల్ సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉంటున్నారు. తాజాగా, ట్విట్టర్ ద్వారా విశాల్ ఓ పోస్ట్ పెట్టారు. గత నెలలో కోయంబత్తూర్‌లో జరిగిన అత్యాచార సంఘటనపై సంచనల పోస్ట్ షేర్ చేశారు. "ఆ సమయంలో బాధితురాలు ఆ సమయంలో ఆ ప్రదేశంలో ఉన్నందుకు ఆమెను నిందించడం ఆపండి. మన దేశంలో పునరావృతమయ్యే ఈ రక్తసిక్తమైన అత్యాచారం అనే సమస్యను రాజకీయం చేయడం ఆపండి. కనీసం ఇప్పుడైనా నేను మీ కాళ్ళ ళ్ళ మొక్కుతా. ఈ దారుణమైన నేరానికి మరణశిక్షను అమలు చేయండి. నిర్భయ సంఘటన జరగడం మనం చూశాము. 7 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి, తన సొంత తల్లిని హత్య చేసిన ఆరోపణలపై సుదీర్ఘ విచారణ తర్వాత గత నెలలో ఒక నిందితుడు నిర్దోషిగా విడుదల కావడం మనం చూశాము. సౌదీ అరేబియాలో ఇది జరుగుతుందా. దోషులుగా తేబడలేరనే భయం. మునుపటి ఉల్లేఖనాలు ఈ నేరస్థులకు పైచేయి ఇస్తున్నాయి. సంవత్సరాల క్రితం ంఖలో ఇటువంటి నేరం జరిగినప్పుడు చర్య తీసుకున్న దివంగత మాజీ ముఖ్యమంత్రి జూఖీకి నేను సెల్యూట్ చేస్తున్నాను. చాలా సమయం ఆసన్నమైంది అని అన్నారు.

# కొత్త పాటల కంపోజిషన్‌పై ఇళయరాజా విమర్శలు



భారతీయ సినీ సంగీతంలో ఇళయరాజాది ఒక ప్రత్యేక అధ్యాయం. ముఖ్యంగా దక్షిణాది సినీ సంగీతంపై ఆయన వేసిన ముద్ర గురించి ఎంత చెప్పినా తక్కువే. కొన్ని కోట్ల మందికి ఆయన ఆల్ టైం ఫేవరెట్. వాళ్లకు దశాబ్దాలుగా తన పాటలతో ఆయన అద్భుత అనుభూతిని ఇస్తూ ఉన్నారు ఇళయరాజా. సంగీతం సంగతి పక్కన పెడితే.. ఇళయరాజా వ్యవహార శైలి చాలా సీరియస్‌గా ఉంటుంది, ఆయన మాట కొంచెం కఠినంగా ఉంటుంది అన్న విషయం తెలిసిన సంగతే. ఇళయరాజా తక్కువగానే మాట్లాడతారు కానీ.. అవసరమైనపుడు ఎవరినైనా విమర్శించడానికి ఆయన వెనుకాడరు. ప్రస్తుతం పాటలు రూపొందుతున్న తీరు మీద ఓ ఇంటర్వ్యూలో ఆయన విమర్శలు గుప్పించారు. సింగర్స్, కంపోజర్స్, మ్యుజీషియన్స్ ఎక్కడెక్కడో ఉండి వేర్వేరుగా పాట కోసం పని చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఇలా చేస్తే మంచి పాటలు ఎలా రూపొందుతాయని ఆయన ప్రశ్నించారు. తన పాటలు సంగీత ప్రియుల జీవితాల్లో భాగం కావడం ఎంతో సంతోషంగా ఉందన్న ఇళయరాజా.. ఈ కాలంలో వస్తున్న పాటలు ఎందుకు వస్తున్నాయో తెలియడం లేదన్నారు. మేల్ సింగర్ పాడింది ఫిమేల్ సింగర్‌కు తెలియదని.. ఒకరి ట్రాక్ గురించి ఇంకొకరికి తెలియకుండానే పాట రెడీ అవుతోందని.. దర్శకులకు పాట గురించి ఏమీ క్లారిటీ ఉండడం లేదని ఆయన అన్నారు. గతంలో 60 మంది ఆర్కెస్ట్రా ఒకే చోట ఉండి పాటలు కంపోజ్ చేసేవాళ్లమని.. తాను పాట రికార్డ్ చేసే టైం, మ్యుజీషియన్స్, సింగర్లతో పాటు పాడే స్టూడియో గురించి నమోదు చేసేవాడినని.. అందరూ ఒక చోట ఉండేలా చూసుకునేవాడనని.. ఆ 60 మంది ఒకేసారి కృషి చేస్తే 4 నిమిషాల మంచి పాట తయారయ్యేదని ఆయనన్నారు. కానీ ఇప్పుడు మ్యూజిక్ చేసే వాళ్లు ఎక్కడెక్కడో ఉంటున్నారని.. కనీసం లైన్లో కూడా ఉండడం లేదని.. పాటలు జీవం కోల్పోతుండడానికి ఇదే కారణమని ఆయన అభిప్రాయపడ్డారు.

# కాబోయే భర్తపై రష్మిక కామెంట్స్..



?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న త్వరలో ఓ యంగ్ హీరోతో ఏడడుగులు వేయబోతున్నట్లు గత కొద్ది కాలంగా పుకార్లు షికారు చేస్తున్నారు. కొన్నేళ్లుగా విజయ్(ఎతితీజీఎ ఆవలవతీజీఎనీనిటజీ)తో ప్రేమలో ఉండగా.. వచ్చే ఏడాది వీరు పెళ్లి బంధంతో ఒక్కటికాబోతున్నారట. ఇందులో నిజమెంత అనేది తెలియనప్పటికీ రష్మిక మాత్రం పలు ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ తన పెళ్లి వార్తలపై హింట్ ఇస్తోంది. ఇటీవల ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారట అనే ప్రశ్న ఎదురవగా.. దానికి మీరు అనుకుంటుంది నిజమే అని అందరినీ అయోమయంలోకి నెట్టేసింది. తాజాగా, ఓ చిట్ చాట్‌లో పాల్గొన్న రష్మిక తనకు కాబోయే వాడు ఎలా ఉండాలో వెల్లడించింది. "నన్ను అర్థం చేసుకునే వ్యక్తిని చేసుకోవాలనుకుంటున్నాను. ప్రతి విషయాన్ని నా వైపు నుంచి ఆలోచిస్తూ నన్ను, నా పనిని అర్థం చేసుకునేవాడు కావాలి. ఎలాంటి దాన్నైనా అర్థం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తి.. అన్ని పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనే అతను అయితే బాగుంటుంది. మంచి వ్యక్తిత్వంతో పాటు నా కోసం యుద్ధం చేయగల సత్తా ఉండాలి. అలాంటి వ్యక్తి కోసం నేను ఎంత దూరమైనా వెళ్తా.. ఏమైనా చేస్తా. చివరకు యుద్ధంలో తూటాకైనా ఎదురెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను" అని చెప్పింది. ఇక ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండగా.. నెటిజన్లు విజయ్ గురించే చెప్పిందని చర్చించుకుంటున్నారు.



# చర్చనీయాంశంగా మారిన రుక్మిణి వసంత్ పోస్ట్

క్రేజీ బ్యూటీ రుక్మిణి వసంత్ ట్విట్టర్ పోస్ట్ సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. అతనిపై చర్యలు తీసుకుంటాననంటూ పెట్టిన పోస్ట్ అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది.ఎంతోమంది ఇతరుల పేర్లను ఉపయోగించి పెద్ద ఎత్తున మోసాలకు పాల్పడుతున్న కేటుగాళ్ళ రుక్మిణి పేరుతో కూడా మోసాలు చేస్తున్నారట. ఈ విషయం తన అభిమానులను హెచ్చరించింది. ఈ మేరకు.. 'కొద్ది రోజులుగా నా పేరు మీద కూడా పెద్ద ఎత్తున మోసాలు జరుగుతున్నట్లు నా దృష్టికి వచ్చింది. ఈ నెంబర్ నాది కాదని నేను అందరికీ స్పష్టంగా తెలియజేస్తున్నాను.

ఈ నెంబర్ నుంచి ఎవరికైనా ఫోన్ లేదా మెసేజ్‌లు, ఫోన్ కాల్‌కు స్పందించవద్దు. ఇలా ఒకరి పేరును ఉపయోగిస్తూ మోసాలకు పాల్పడటం సైబర్ నేరం అవుతుంది. ఇలాంటి మోసపూరిత, తప్పుదారి పట్టించే కార్యకలాపాలలో పాల్గొన్న వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకోబడతాయి. ఈ నెంబర్ నుంచి ఎవరికైనా ఫోన్ లేదా మెసేజ్ వస్తే స్పష్టత కోసం మీరు నేరుగా నన్ను లేదా నా టీమ్‌ను సంప్రదించవచ్చు. ఇలాంటి మోసాలకు గురికాకుండా ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా ఉండండి. మీ అందరి సహకారానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను" అని రాసుకొచ్చింది. దీంతో ఈ విషయం తెలుసుకున్న వారంతా షాక్ అవుతున్నారు. పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి




మేడ్చల్( ప్రశ్న న్యూస్) ఈనెల 15వ తేదీన జరగబోయే ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని, అధిక కేసులు రాజి కుదుర్చుకోవాలని మేడ్చల్ ఎనిమిది, తొమ్మిదవ మెట్రోపాలిటన్ న్యాయమూర్తులు అన్నారు. జాతీయ న్యాయ సేవ దినోత్సవం పురస్కరించుకొని శనివారం మేడ్చల్ న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో పడాల రామిరెడ్డి న్యాయ కళాశాల అమీర్ పేట్ వారు మేడ్చల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో న్యాయ సేవ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మేడ్చల్ ఎనిమిది, తొమ్మిదవ మెట్రోపాలిటన్ న్యాయమూర్తులు పాలడుగుల అలేఖ్య, తిరుపతిలు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు విస్తృతంగా న్యాయ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. న్యాయం ప్రతి పౌరుడికి చేరేలా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ప్రేరేపించారు. న్యాయ అవగాహనతో సమాజంలో సమానత్వము న్యాయం సత్యం నిలవాలని వారు ఆకాంక్షించారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామ ప్రజలకు న్యాయ హక్కులు ఉచిత న్యాయ సహాయం పొందే మార్గాలు న్యాయ సేవా సమస్యల పాత్ర గురించి తెలుస్తాయన్నారు. ఈనెల 15 న జరగనున్న లోక్ అదాలత్లో సాధ్యమైనన్ని అధిక కేసులలో రాజీ కుదుర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కళాశాల విద్యార్థులు అధ్యాపకులు వాలంటీర్ల కు ఉచిత న్యాయ సలహాలు, న్యాయ సేవా సంస్థల పాత్ర గురించి తెలిపారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, మాజీ అధ్యక్షుడు వేణు రాజు యాదవ్, పడాల రామిరెడ్డి కళాశాల చైర్మన్ పడాల శ్రీనివాస్ రెడ్డి, పి ఆర్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కాలేజీ ప్రిన్సిపల్ విజయ కళ్యాణి, పలువురు న్యాయవాదులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారానికి వేములవాడ యూత్ కాంగ్రెస్ సంపూర్ణ సహకారం

**- యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులు : న్యాత నవీన్**



వేములవాడ (ప్రశ్న న్యూస్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ 74వ బూత్‌లో వేములవాడ ఎమ్మెల్యే,రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ను చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి, అభివృద్ధి కొనసాగింపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## గౌడవెల్లిలో ఖుషి హెూమ్ లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పాల్గొన్న డిసిసి అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి**




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 56వ జన్మ దిన వేడుకలను గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడవెల్లి లోని కృషి హెూమ్స్ లో తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిశెల సురేందర్ ముదిరాజు ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరై కృషి హెూమ్స్ లోని చిన్నారుల తో జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. చిన్నారులతో కలిసి కేక్ కటింగ్,పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎనుముల రేవంత్ రెడ్డి జెడ్పిటిసి స్థాయి నుంచి నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలందరికీ సురక్షితమైన సేవలు పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజాసేవలో ఎల్లప్పుడూ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడవెళ్ళి గ్రామ మాజీ సర్పంచ్ గరిశల సురేందర్ ముదిరాజ్,గౌడవెళ్ళి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వినోద్ గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ, మేడ్చల్ సొసైటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దుర్గం శివ శంకర్ ముదిరాజ్, రేగు రాజు కురుమ, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, ఎల్లంపేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రవళ్ళి విఘ్నేష్వర్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, ఎల్లంపేట్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామన్నగారి సంతోష్ గౌడ్,సింగరేణి పోచయ్య రజక,దుర్గం వెంకటేష్ ముదిరాజ్, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,గుండ్ల పోచంపల్లి పట్టణ మాజీ సర్పంచ్ భేరి ఈశ్వర్,మేడ్చల్ మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సల్ల వెంకటేష్ యాదవ్, డబిల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ సంజీవరావు, ఎర్రోల్ల క్రిష్ణ, దొడ్ల మోహన్ ముదిరాజ్, క్రిష్ణ రెడ్డి, కర్రోల్ల సంతోష్, నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# అక్రెడిటేషన్ కుంభకోణంపై హెచ్ ఆర్ సి సిరియస్

**జిల్లా కలెక్టర్, డిపిఆర్ఓకి సమన్స్**

**10న కమిషన్ ఎదుట హాజరు కావాలంటూ కఠిన ఆదేశాలు**

**అధికారులు సైలెంట్‌గా తప్పించుకోలేరు**





నిజామాబాద్(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జర్నలిస్టుల అక్రెడిటేషన్ వివాదం రాష్ట్రవ్యాప్తంగా దృష్టిని ఆకర్షిస్తున్న వేళ మానవ హక్కుల కమిషన్( హెచ్ ఆర్ సి) స్వయంగా రంగంలోకి దిగింది. అక్రెడిటేషన్‌లో అవినీతి, వివక్ష, హెల్త్ కార్డుల నిరాకరణ, దరఖాస్తులపై స్పందించకపోవడం వంటి తీవ్రమైన ఆరోపణలను పరిశీలిస్తూ, కమిషన్ జిల్లా పరిపాలనను నేరుగా ప్రశ్నించే దిశగా తొలి కీలక అడుగు వేసింది. కలెక్టర్, డిపిఆర్ఓకి హెచ్ ఆర్ సి సమన్స్ 10న తప్పనిసరిగా హాజరు కావాలి తెలిపారు. జర్నలిస్టుల నుంచి వచ్చిన ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన హెచ్ ఆర్ సి,

జిల్లా కలెక్టర్‌కు, డిపిఆర్ఓకి అధికారిక సమన్స్ జారీ చేసింది. ఈ నెల 10వ తేదీకల్లా కమిషన్ ఎదుట ప్రత్యక్షంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

ఇప్పటివరకు వస్తున్న ఆరోపణలను దాటవేస్తూ మౌనం వహించిన అధికారులకు ఈ సమన్స్ పెద్ద షాక్‌గా మారింది.

### స్పష్టమైన వివరణ ఇవ్వాలి..

తప్పించుకోవడం సాధ్యం కాదు, హెచ్ ఆర్ సి సందేశం అక్రెడిటేషన్‌ను నిలిపివేయడం, అర్హతలు ఉన్న పాత్రికేయులను నిర్లక్ష్యం చేయడం, హెల్త్ కార్డులు నిలిపివేయడం, లంచం ఆరోపణలు, పై అధికారులకు తప్పుదోవ పట్టించే తప్పుడు సాంకేతాలు పంపడం జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశాలన్నీ ఇప్పుడు కమిషన్ ముందుంచబడుతున్నాయి. జవాబు తప్పనిసరి.. నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు అనే ధోరణి హెచ్ ఆర్ సి ఆదేశాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. జర్నలిస్టుల పోరాటానికి బలం ఇచ్చిన హెచ్ ఆర్ సి.. మూడు సంవత్సరాలుగా అధికారుల తటస్థతతో విసిగిపోయిన జర్నలిస్టులకు, ఈ సమన్స్ ఒక ఆశాకిరణంగా మారింది. అధికారుల అక్రమ వైఖరి, వివక్షపై మొదటిసారి ఉన్నతస్థాయి సంస్థ స్పష్టమైన జోక్యం చేసుకోవడం కీలక మలుపుగా పరిగణిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం నిలువునా ప్రశ్నార్థకంగా కలెక్టర్, డిపిఆర్ఓ తదితర అధికారులు ఈ విషయంపై నిశ్శబ్దంగా వ్యవహరిస్తుండగా, హెచ్ ఆర్ సి సమన్స్ వారి మౌనం పగులగొట్టే అవకాశం ఉంది. ఇప్పటి వరకూ స్పందించకపోవడమే పెద్ద ప్రశ్నగా మారింది. 10 తేదీ విచారణ జిల్లా పరిపాలనకు 'చీకటి రోజు' ఈ విచారణే నిజామాబాద్ అక్రెడిటేషన్ వ్యవహారానికి మలుపు తిప్పే కీలక క్షణం కానుంది. జిల్లా స్థాయి అధికారుల వ్యవహారశైలిపై పెద్ద ఎత్తున ఆవిష్కరణలు వెలుగులోకి వచ్చే అవకాశముంది.

# చిన్నారుల అకాల మరణం ఎంతో బాధాకరం

**- బాధిత కుటుంబాలను పరామర్శించిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్**





అమీన్ పూర్ (ప్రశ్న న్యూస్) అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వాణీ నగర్ కాలనీలోని అర్బన్‌రైజ్ అపార్ట్‌మెంట్స్‌లో చోటుచేసుకున్న దురదృష్టకర ఘటనలో చిన్నారులు ప్రజ్ఞ అద్విక‌రెడ్డి స్విమ్మింగ్‌పూల్‌లో మృత్యువాత పడ్డారు. ఈ విషాదకర సంఘటన పట్ల సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆమె బాధిత కుటుంబాలను వారి నివాసాల్లో కలుసుకుని, తల్లిదండ్రులను పరామర్శించి, ఆత్మస్థైర్యం కల్పించి, ధైర్యం చెప్పారు. చిన్నారుల అకాల మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా మున్సిపల్ అధికారులు, అపార్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల ప్రాణ భద్రత విషయంలో ఎవరూ నిర్లక్ష్యం చూపకూడదని స్పష్టం చేశారు. చిన్నారుల ఆత్మలకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ఈ తీవ్ర దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం పొందాలని ఆమె ఆకాంక్షించారు.

# వేములవాడ కరాటే గురువు

# ఎం.ఏ. మన్నాన్ సేవలకు జాతీయస్థాయిలో గుర్తింపు

**- సినీ నటుడు సుమన్ చేతులమీదుగా ఘన సన్మానం**

**- విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో మన్నాన్ విశేష కృషి**

వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు,కరాటే గురువు ఎం.ఏ. మన్నాన్‌కి అరుదైన గౌరవం లభించింది. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో ముఖ్య అతిథిగా హాజరైన సినీ నటుడు సుమన్ చేతులమీదుగా ఆయనకు ఘన సన్మానం జరిగింది.

ఈ సందర్భంగా హీరో సుమన్ మాట్లాడుతూ "మన్నాన్ కేవలం కరాటే గురువు మాత్రమే కాదు, విలువలతో కూడిన వ్యక్తి. ఆయన శిక్షణలో అనేక మంది విద్యార్థులు రాష్ట్ర ,జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు. క్రీడల ద్వారా యువతను క్రమశిక్షణతో ముందుకు నడిపించే ఆయన కృషి అభినందనీయమైనది"అని అన్నారు. కరాటే క్రీడల ద్వారా విద్యార్థులలో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందేలా మన్నాన్ ఉత్తమ శిక్షణ ఇస్తున్నారని ఆర్గనైజర్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు శ్రీనివాస్, ప్రవీణ్, వసంత్ కుమార్, సంపత్ కుమార్, మొండయ్య, రాజిరెడ్డి, సురభి వేణుగోపాల్, నాయుడు, పాపయ్య, నరేందర్, ప్రసన్న, లింగంపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వేములవాడ పట్టణ ప్రజలు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేసి, మన్నాన్ కు అభినందనలు తెలియజేశారు.




# కలెక్టర్ గారు అక్రమ పత్తి కొనుగోలు పై కన్ను వేయండి.

**నోటీసు ఇచ్చే కాసులు లెక్కబెడుతున్న అధికారులు.**

**ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి.**

**నోటీసులు ఇచ్చిన ఎమ్మెల్యే చెప్పిన మారని అక్రమ పత్తి కొనుగోలుదారులు.**

**దళారుల చేతిలో నష్టపోతున్న రైతు గోడు పట్టించుకోండి.**



తల్లాడ, నవంబర్ 7 (ప్రశ్నన్యూస్) : కలెక్టర్ గారు అక్రమ పత్తి కొనుగోలుపై కన్ను వేయండి. నోటీసులు ఇచ్చి కాసులు లెక్కపెడుతున్న అధికారులు ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతున్న పట్టించుకోని వైరా కమిటీ అధికారులు తీరుపై రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలో ప్రభుత్వం సిసిఐ పత్తి కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయినా సి సి ఐ కి రాకుండా రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోతున్న వైరా మార్కెట్ అధికారులు స్పందించడంలో విఫ్లమయ్యారని రైతులు ఆరోపిస్తున్నారు. అక్రమ కొనుగోలు కేంద్రాలపై కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన మార్కెట్ అధికారుల అక్రమ పత్తి వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన మారని తీరుపై వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాస్ నాయక్ సిసిఐ వారి ఆధ్వర్యంలో అక్రమ పత్తి కొనుగోలు వారికి లైసెన్సులు తీసుకొని వ్యాపారాలు చేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించిన మారని అక్రమ పత్తి కొనుగోలుదారులు తీరు. అధికారుల అండదండలతో అక్రమ పత్రిక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి లక్షలాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఖమ్మం జిల్లా వైరా వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉన్న తల్లాడ లో కొత్తగూడెం వెళ్లే రహదారి వెంబడి నిబంధనలకు విరుద్ధంగా సుమారు 25 మంది అక్రమ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మార్కెట్ కి రావాల్సిన ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. అనుమతులు ముగ్గురు ముగ్గురితోపాటు మరి కొంతమంది సుమారు 25 అక్రమ కొనుగోలు కేంద్రాలు కొనసాగిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. పర్యవేక్షించిన వలసిన జిల్లా అధికారులు వైరా వ్యవసాయ మార్కెట్ అధికారులు నిమ్మకు నిర్వీలినట్లు వ్యవహరిస్తున్నారు. వీరి వ్యవహార శైలి పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యవేక్షించవలసిన జిల్లా మార్కెటింగ్ అధికారి తనకేమీ పట్టనట్టు నామమాత్రపు చర్యలు చేపట్టి నోటీసులు ఇచ్చి ఆ నోటీసులపై ఎలాంటి రిప్లై లేకపోయినా వారిపై చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. అసలు రహదారి ప్రక్కన దర్జాగా పత్తి కొనుగోలు కేంద్రాలు కొనసాగుతుంటే అధికార అంతరంగానికి కనిపించడం లేదా అధికారుల నిర్లక్ష్యం వల్లనే మార్కెట్ కి రావాల్సిన ఆదాయానికి గండి పడుతుంది. జిల్లా కలెక్టర్ గారు తల్లాడలో ఏర్పాటుచేసిన అనుమతి లేని పత్తి కొనుగోలు కేంద్రాలపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

# డ్రైవింగ్ పరీక్షలు లేకుండా లైసెన్సులు

- కొరవడిన డ్రైవింగ్ శిక్షణ, టాక్సీలు నడిపే డ్రైవర్లతో నిత్యం ప్రమాదాలు
- డ్రైవింగ్ రూల్స్ తెలియకుండానే లైసెన్స్ లు జారీ
- ఓవర్ టెక్, సెల్ ఫోన్ డ్రైవింగ్, నిద్రలేమితో వాహనాలు డ్రైవింగ్
- ఓవర్ స్పీడ్, రాష్ డ్రైవింగ్ కూడా కారణమే
- ప్రయాణంలో తొందరపాటు, ఓపిక లేని డ్రైవింగ్




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా రోడ్డు ప్రమాదాలు పెరగడానికి ప్రధాన కారణం నిబంధనలను పట్టించుకోకుండా డ్రైవింగ్ చేయడమే అని నివేదికల ద్వారా స్పష్టమవుతోంది. ముఖ్యంగా భారీ వాహనాల డ్రైవర్లలో నైపుణ్యం, శిక్షణ, బాధ్యత పూర్తిగా కొరవడడం వల్ల ప్రతిరోజూ ఎంతోమంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. మొన్న కర్నూలు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం, నిన్న చేవెళ్లలో టిప్పర్ లారీ డ్రైవర్ డ్రైవింగ్ తాజాగా నల్గొండ జిల్లాలో జరిగిన ఇన్నోవా కారు ప్రమాదం, ఇలా ఏ ప్రమాదం గురించి చెప్పుకున్నా అందులో డ్రైవర్ తప్పే కనిపిస్తోంది. వారికి ఎక్కువ శాతం ట్రాఫిక్ నిబంధనలపై కనీస అవగాహన లేకపోవడం, 'డ్రైవింగ్ సెన్స్'లేకుండా దూసుకెళ్లడం రహదారి భద్రతకే సవాల్ విసురుతోంది. రవాణా రంగాన్ని ఉపాధిగా ఎంచుకుని వచ్చే కొత్తతరం డ్రైవర్లలో చాలామందికి శిక్షణ, నైపుణ్యం లేకపోవడం తీవ్రమైన సమస్యగా మారుతోంది. లారీలు, టిప్పర్లు, ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులు వంటి భారీ వాహనాలను నడిపే వీరు అరకొర పరిజ్ఞానంతోనే రోడ్లపైకి వచ్చి, పరిమితికి మించిన వేగంతో దూసుకెళ్తూ వాహనాలను అదుపు చేయలేక పెను ప్రమాదాలకు కారణమవుతున్నారు. రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల సమీపంలోని మీర్జాగూడ వద్ద ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఈ నిర్లక్ష్యానికి ప్రత్యక్ష ఉదాహరణ. ఓవర్‌లోడ్‌తో పాటు మితిమీరిన వేగంతో వచ్చిన టిప్పర్ డ్రైవర్




వాహనాన్ని అదుపు చేయలేకపోవడం వల్లనే ఈ విషాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగినప్పుడు సుమారు 19 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఒక్క ఘటనే డ్రైవర్ల నైపుణ్య లోపాన్ని, అధికారుల పర్యవేక్షణ వైఫల్యాన్ని వేలెత్తి చూపుతోంది. సాధారణంగా శిక్షణ లేని డ్రైవర్లు రోడ్లపైకి రావడానికి ప్రధాన కారణం డ్రైవింగ్ లైసెన్సులు అంగడి సరుకుల్లా లభించడం. రవాణా శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లు , ఆర్టీఏ అనుమతితో నడిచే డ్రైవింగ్ స్కూళ్లు, ఏజెంట్ల దళారి వ్యవస్థ ఈ నాసిరకం డ్రైవర్లను ఉత్పత్తి చేయడానికి మూకుమ్మడిగా దోహదం చేస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో లైసెన్సుల మంజూరులో 'డబ్ల్యూ' కోడ్ దందా బాహాటంగా నడుస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ 'డబ్ల్యూ' అంటే 'విత్‌ఔట్ టెస్ట్' అని అర్థం. అంటే డ్రైవింగ్ పరీక్షలు లేకుండానే ఏమాత్రం నైపుణ్యం లేని అభ్యర్థులకు కూడా భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి లైసెన్సులు ఇచ్చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం వంటి శివారు కార్యాలయాల్లో ఈ దందా ఎక్కువగా సాగుతున్నట్లు తెలుస్తోంది. టిప్పర్లు, లారీలు, డీసీఎంలు వంటి సరుకు రవాణా వాహనాలను, అలాగే ఆర్టీసీ అద్దె బస్సులు, స్కూల్ బస్సులు నడిపే చాలామంది డ్రైవర్లలో రోడ్డు నియమాలపై కనీస అవగాహన ఉండటం లేదు. ఈ డ్రైవర్లు ఒకవైపు భారీ వాహనాలను నడుపుతూనే ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ, మొబైల్ ఫోన్లలో మాట్లాడుతూ కిలోమీటర్ల కొద్దీ దూసుకుపోతున్నారు. ఓవర్‌టేక్ చేసే విషయంలో సరైన సెన్స్ పాటించకపోవడం, నిద్రలేమితో డ్రైవింగ్ చేయడం వంటివి చేస్తున్నారు. ఈ ఘోర ప్రమాదాలను అరికట్టాలంటే డ్రైవింగ్ లైసెన్సుల జారీ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా మార్చాలి. శిక్షణ కేంద్రాలు, టెస్ట్ ట్రాక్‌ల పర్యవేక్షణను పటిష్టం చేయాలి. ముఖ్యంగా భారీ వాహనాల డ్రైవర్లకు నిర్బంధ మానసిక, శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించాలి. అప్పుడే రోడ్లపై మృత్యు యాత్రకు తెరపడి ప్రజలకు భద్రత లభిస్తుంది.

## ఫేక్ ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండాలి

- వారానికోసారి 'ప్రజా వేదిక' నిర్వహించాలని స్పష్టీకరణ



అమరావతి (ప్రశ్న న్యూస్) వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారి కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ కార్యాలయ విభాగాలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన నేతలకు కీలక దిశానిర్దేశం చేశారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం, మొంథా తుపాను సహాయక చర్యలపై వైసీపీ అసత్యాలు ప్రచారం చేస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. పేదలకు మెరుగైన వైద్యం, విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, దానిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తుపాను సమయంలో ప్రభుత్వం బాధితులకు అండగా నిలిస్తే, జగన్ విషం చిమ్ముతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా ప్రజా సేవలో నిబద్ధతతో వ్యవహరించాలని నేతలకు హితవు పలికారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి వారంలో ఒక రోజు కచ్చితంగా 'ప్రజా వేదిక' కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించాలని ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా, ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో పరిష్కరించే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తుచేశారు. ఇటీవల ఎమ్మెల్యేలు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన రావడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ సీనియర్లను పక్కనపెట్టి, వైసీపీ నుంచి కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని చంద్రబాబు హెచ్చరించారు. ఇది సరైన పద్ధతి కాదని, పార్టీ కోసం మొదటి నుంచి పనిచేస్తున్న వారిని కలుపుకొనిపోవాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరి పనితీరుపై తన వద్ద పూర్తి సమాచారం ఉందని, ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానని తెలిపారు. 'పేదల సేవలో' కార్యక్రమంతో పాటు పింఛన్ల పంపిణీ, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత వంటి సంక్షేమ కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుని పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టులు, ట్రస్ట్ బోర్డు కమిటీలను వెంటనే భర్తీ చేయాలని ఆదేశించారు.

# పడిపోయిన గాలి నాణ్యత ప్రమాణాలు

- రెడ్ జోన్‌లోకి ఢిల్లీ

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రాజధాని ఢిల్లీ, ఎన్‌సీఆర్‌లో గాలి నాణ్యత ప్రమాణాలు దారుణంగా పడిపోయాయి. గడిచిన 24 గంటల్లో పలు ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత 400 (గాలి నాణ్యత సూచిక) దాటింది. శీతాకాలం ఆరంభమవ్వడంతో గాలి నాణ్యత ప్రమాణాలు మరింతగా పడిపోయాయని, పలు ప్రాంతాల్లో తీవ్ర కాలుష్యం నమోదైందని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు తెలిపింది. ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో 400 దాటగా, గ్రేటర్ నోయిడాలో గాలి నాణ్యత 354, ఘజియాబాద్‌లో 339గా ఉన్నట్లు కాలుష్య నియంత్రణ బోర్డు వెల్లడించింది. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు శనివారం సాయంత్రం 4 గంటలకు గాలి నాణ్యతను లెక్కించింది. నగరంలోని 38 ప్రాంతాల్లో కాలుష్య నియంత్రణ బోర్డు కాలుష్య తీవ్రతను పరిశీలించింది. శనివారం నమోదైన ఏక్యూఐని పరిశీలించగా వజీపూర్‌లో 420, బెరారిలో 418, వివేక్ విహార్‌లో 406, నెహ్రూ నార్‌లో 404, అలీపూర్‌లో 402 పాయింట్లు దాటినట్టు బోర్డు గుర్తించింది. ఈ ప్రాంతాలన్నీ అత్యంత ప్రమాదకరమైన దశలో ఉన్నాయని బోర్డుకు చెందిన సమీర్ యాప్ ఆందోళన వెలిబుచ్చింది. గాలి నాణ్యత అంతకంతకూ పడిపోతుండటంతో ముఖ్యమంత్రి రేఖా



గుప్తా చర్యలకు ఉపక్రమించారు. వాహనాల రద్దీని తగ్గించడం కోసం ప్రభుత్వ కార్యాలయాల వేళలను మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. పర్యావరణ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం తర్వాత కార్యాలయాల వేళలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు ఉంటాయని వెల్లడించారు. మున్సిపల్ కార్యాలయాల పని వేళలను ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్ణయించారు.

## సంయమనంతో మాట్లాడాలని కేసీఆర్ సూచించారు

- రేవంత్ నన్ను తిట్టినప్పుడు కేసీఆర్ ఫోన్ చేసి ఆ మాట చెప్పారన్న కేటీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను దూషించినప్పుడు, తమ పార్టీ అధినేత కేసీఆర్ ఫోన్ చేసి, నువ్వు టెంప్ట్ కావొద్దని సూచించారు, దీంతో తాను ఏమీ అనలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఓ ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఇటీవల జరిగిన ఒక సభలో రేవంత్ రెడ్డి తనను తీవ్రంగా దూషించారని, అది చూసిన కేసీఆర్ వెంటనే ఫోన్ చేసి మాట్లాడారని కేటీఆర్ చెప్పారు. రేవంత్ రెడ్డి తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతో నిరాశలో ఉన్నందువల్ల అలా మాట్లాడుతున్నారని కేసీఆర్ తనకు చెప్పారని ఆయన అన్నారు.అందుకే, తాను కూడా అదే స్థాయిలో ప్రతిస్పందించవద్దని కేసీఆర్ సూచించారని కేటీఆర్ తెలిపారు. సంయమనంతో వ్యవహరించాలని కేసీఆర్ సలహా ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తనను దూషించినందుకు మరుసటి రోజు తాను కూడా ఘాటుగా మాట్లాడాలనుకున్నానని, కానీ కేసీఆర్ సూచనతో సంయమనం పాటించానని కేటీఆర్ అన్నారు. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీల అధ్యక్షులు తమ పార్టీ నేతలను నియంత్రించాలని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. తనను కేసీఆర్ నియంత్రించినట్లుగానే, కాంగ్రెస్ పార్టీలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, బీజేపీలో రామచంద్ర రావు తమ పార్టీ నేతలను నియంత్రించాలని ఆయన అన్నారు. ఇలాంటి ధోరణుల వల్ల ప్రజలు రాజకీయ నాయకులను అసహ్యించుకునే పరిస్థితి వస్తుందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంచి సంప్రదాయానికి తమ పార్టీ తరఫున పునాది వేస్తామని ఆయన అన్నారు. తనను విమర్శిస్తే సహిస్తానని, కానీ కేసీఆర్‌ను విమర్శిస్తే మాత్రం ఊరుకునేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

# రక్తపు టేరులు పారేస్తున్న జాతీయ రహదారులు

- వరుస ప్రమాదాలతో బెంబేలెత్తుతున్న జనాలు
- గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మత్తులు చేయాలని డిమాండ్
- రహదారులపై రాజకీయ గ్రహణం, ప్రయాణికుల రక్షణ శూన్యం
- జాతీయ రహదారులపై కోట్ల నిధులు ఎటు పోతున్నాయి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) జాతీయ రహదారుల పై రక్తపుటేరులు పారుతున్నాయి. రహదారుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారి ప్రతిరోజు ప్రమాదాలు జరిగే ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్న అధికారులలో పాలకులలో కనీస చలనం లేకుండా పోయింది. మరమ్మత్తుల కోసం అభివృద్ధి కోసం కోట్ల నిధులు కేటాయిస్తున్న ఎవరి పాలవుతున్నాయో అర్థం కాని పరిస్థితి. అభివృద్ధి చేసేది పోయి అడ్డుకునేది ఎవరి స్వార్థం కోసమో.? కానీ బలవుతుంది అమాయకుల జీవితాలు. మేడ్చల్ జాతీయ రహదారి 44 రక్తపు టేరులు పారిస్తుంది. ఈ రహదారిపై జరుగుతున్న వరస ఘటనలతో జనాలు బెంబేలెత్తుతున్నారు. జాతీయ రోడ్డు విస్తరణలో భాగంగా మేడ్చల్ చెక్పోస్ట్ నుంచి జాతీయ రహదారిపై చేపడుతున్న ఫ్లై ఓవర్ నిర్మాణం మేడ్చల్ వాసులకు శాపంగా మారింది.



నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న ఈ ఫ్లైఓవర్ తో పాటు ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల మేడ్చల్ వాసులకు జాతీయ రహదారి శాపంగా మారింది. ఎంతో భవిష్యత్తు ఉన్న యువత ఇక్కడ రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నడంతో మేడ్చల్ వాసులు ఆందోళన చెందుతున్నారు. జాతీయ రహదారి ఏర్పాటు వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని ఆశపడ్డ మేడ్చల్ వాసులకు జాతీయ రహదారి కన్నీరును మిగిలిస్తుంది.

### రోజుకో ప్రమాదం..

మేడ్చల్ లోని ఇరుకు స్థలంలో జాతీయ రహదారిని ఏర్పాటు చేయడం.. దీంతోపాటు ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టడం.. ఫ్లై ఓవర్ నిర్మాణం తో పాటు భారీ వర్షాల వల్ల రోడ్డుపై పడ్డ గుంతలతో సామాన్యులు బలవుతున్నారన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి. జాతీయ రహదారి 123.4 మీటర్ల విస్తీర్ణం ఉండాల్సి ఉండగా మేడ్చల్ లో మాత్రం దాదాపు 50 మీటర్లు విస్తీర్ణం లో జాతీయ రహదారిని నిర్మించడం, దానిపై ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టడం వలన రోడ్డు విస్తీర్ణం తగ్గి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఫ్లై ఓవర్ నిర్మాణం వల్ల రోడ్ల పైన కంకర పడి ఉండడం.. రోడ్డుపై గోతులు పడి ఉండడంవల్ల నిరంతరం ప్రమాదాలు జరుగుతూ సామాన్యులను బలి తీసుకుంటుంది. నిన్న సాయంత్రం మేడ్చల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం సమీపంలో ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై వస్తు రోడ్డుపై ఉన్న గోతిని తప్పించ పోయి అదుపుతప్పి కింద పడడంతో ఆ యువకుడి పైనుంచి లారీ వెళ్లడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదేవిధంగా ఇటీవల ఓ ప్రైవేట్ కంపెనీలో విధులను ముగించుకొని ఉదయం వేళలో ఇంటికి వెళుతున్న సమయంలో జరిగిన ప్రమాదంలో ఓ ప్రైవేటు ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదేవిధంగా అద్వెల్లి ప్రాంతంలో వాహనము ద్విచక్ర వాహనాలను ఢీకొట్టడంతో ఒక వ్యక్తి మృతి చెంది మరో వ్యక్తి తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. ఇలా ప్రతిరోజు ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూ జాతీయ రోడ్డుపై రక్తం ఏరులై పారుతుండడంతో మేడ్చల్ వాసులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## జూబ్లీహిల్స్ ప్రజలకు అలర్ట్

- ఆంక్షలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ కీలక ఆదేశాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నికను పురస్కరించుకుని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు వీలుగా నియోజకవర్గ వ్యాప్తంగా కఠిన ఆంక్షలు విధిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా ఈ నెల 9వ తేదీ (ఆదివారం) సాయంత్రం 6 గంటల నుంచి 11వ తేదీ (మంగళవారం) సాయంత్రం 6 గంటల వరకు నియోజకవర్గం పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్బులను పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు జరగనున్న 14వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 15వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఈ ఆంక్షలు మళ్లీ అమల్లో ఉంటాయని వివరించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం విధించారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై టపాసులు పేల్చడం, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం వంటి వాటిపై నిషేధం ఉంటుందని తెలిపారు. పోలీసు ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588